సమగ్ర సమాచార పత్రిక

# ముద్ర

www.mudranews.in

హైదరాబాద్
శనివారం, 19.09.2026

www.mudranews.in | @mudranews

సంపుటి:13 సంచిక: 319
పేజీలు: 08 వెల: రూ. 5


## మా ఆస్తులన్నీ తీసుకో

### రూ.లక్ష కోట్ల ఆస్తులపై కేటీఆర్ సంచలన సవాల్



- రూ.వెయ్యి కోట్లు ఇచ్చి మా ఆస్తులు తీసుకోండి
- ఫార్ములా-ఈ కేసులో న్యాయమే గెలుస్తుంది
- ఆస్తుల ఆరోపణలపై రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్

02

# తర్వాత ఎవరు

## దానం నాగేందర్‌పై హైకోర్టు అనర్హత వేటు

- ఆ 8 మంది ఎమ్మెల్యేల్లో టెన్షన్?!
- తెలంగాణలో తొలిసారి ఎమ్మెల్యేపై డిస్‌క్వాలిఫికేషన్
- ఖైరతాబాద్ సీటు ఖాళీగా గుర్తింపు
- దానం కేసులో స్పీకర్ నిర్ణయాన్ని కొట్టివేసిన కోర్టు
- కాంగ్రెస్ బీఫామ్‌పై పోటీ చేయడమే కొంపముంచింది.
- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మళ్లీ చర్చ
- ఖైరతాబాద్‌లో ఉప ఎన్నికకు మార్గం సుగమం
- దానం తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లే ఛాన్స్



**ముద్ర, తెలంగాణ బ్యూరో:**
తెలంగాణ రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేయడంతో రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్.. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరారు.అంతేకాకుండా 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. ఈ అంశమే కేసులో కీలకంగా మారింది.

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం తీర్పు వెలువరించింది. దానం నాగేందర్‌పై అనర్హత వేటు విధించడంతో పాటు ఆయనపై స్పీకర్ తీసుకున్న గత నిర్ణయాన్ని పక్కనపెట్టింది. కోర్టు తీర్పు ప్రకారం 2024, ఏప్రిల్ 23 నుంచి ఆయన ఎమ్మెల్యేగా అనర్హుడిగా పరిగణించబడతారు. ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లుగా పరిగణించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**అసలు వివాదం ఏంటి?**
2023లో బీఆర్‌ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్.. 2024లో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థిగాసికింద్రాబాద్ లోక్‌సభ స్థానానికి పోటీ చేశారు. అయితే ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్ నుంచి గెలిచి ఉండగానే మరో పార్టీ తరఫున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం ఆయనపై అనర్హత పిటిషన్లకు దారితీసింది. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ శాసనసభాపక్ష నేత మిగతా 02లో

# దానంకు షాక్

## ఎమ్మెల్యే పదవి గల్లంతు

- అనర్హత వేటు వేస్తూ హైకోర్టు కీలక తీర్పు
- ఫిరాయింపులపై తొలి వర్చ
- ఖైరతాబాద్ స్థానం ఖాళీ
- సత్యమేవ జయతే అన్న కేటీఆర్



**ముద్ర, హైదరాబాద్:**
ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ ఫిరాయింపు అంశంలో తెలంగాణ హైకోర్టు కీలక తీర్పునిస్తూ ఆయనపై అనర్హత వేటు వేసింది. దానం నాగేందర్ విషయంలో స్పీకర్ నిర్ణయాన్ని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తప్పుపట్టింది. అనర్హత పిటిషన్లు కొట్టివేస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయా న్ని హైకోర్టు రద్దు చేసింది. ఈ మేరకు ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్లు స్పీకర్, ఈసీకి హైకోర్టు తెలిపింది.

**ఇదీ కేసు నేపథ్యం**
దానంపై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ నేత ఏలే టి మహేశ్వర్‌రెడ్డితో పాటు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిలు వేర్వే రుగా పిటిషన్లను దాఖల చేసిన విషయం తెలిసిందే. దానం నాగేందర్ బీఆర్‌ఎస్ తరఫున శాసనసభ్యుడిగా గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో హస్తం పార్టీ తరఫున పోటీ చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. 10వ షెడ్యూల్ ప్రకారం వ్యవహరించకుండా, రూల్స్‌కు విరుద్ధం గా నడుచుకున్నారని, ఆయనపై అనర్హత వేటు వేయాలని వారు హైకోర్టును కోరారు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించిన శాసనసభాపతికి పలు ఆధారాలు సమర్పించామని, వాటిని పరిగణనలోకి తీసుకోకుండా సరైన ఆధారాలు లేవంటూ స్పీకర్ ట్రైబ్యు నల్ మార్చి 11వ తేదీన ఉత్వర్వులిచ్చిందని హైకోర్టు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. స్పీకర్ నిర్ణయాన్ని స వాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై పూర్తి స్థాయిలో విచారణ జరిపిన సీజే ధర్మాసనం ఖైరతాబాద్ ఎమ్మెల్యే స్థానం ఖాళీ అయినట్లు మిగతా 02లో



## ఏళ్ల నిరీక్షణకు తెర

### టీజీఎస్‌ఆర్టీసీలో ఎన్నికల నగారా

- అక్టోబర్ 9న పోలింగ్, 17న ఓట్ల లెక్కింపు
- విడుదలైన ఆర్టీసీ ఎన్నికల పూర్తి షెడ్యూల్
- 2016లో చివరిసారిగా జరిగిన ఎన్నికలు
- కార్మికుల వేతనాలపై చర్చించే అధికారం గుర్తింపు సంఘానికే

02



## పాక్‌లో ఇంధన సంక్షోభం

### కీలక నిర్ణయాలు

- ఫ్యూయల్ అలవెన్సుల్లో 50% కోత
- పెళ్లిళ్లలో ఒక్క వంటకానికే పరిమితం
- రాత్రి 9కే దుకాణాలు మూసివేత
- ఇంధన కొరతతో పాక్ ఆర్థిక కష్టాలు

02

### తెలంగాణ కాంగ్రెస్‌కు

## కొత్త ఇన్‌ఛార్జ్?

### మీనాక్షి స్థానంలో ముకుల్ వాస్నిక్?

- మీనాక్షి స్థానంలో బాధ్యతలు అప్పగించే అవకాశం
- రేవంత్–సీనియర్ల మధ్య సమన్వయమే లక్ష్యం..
- స్థానిక పోరుకు పక్కా వ్యూహం!
- ఎన్నికల వ్యూహాల నేపథ్యంలో అధిష్టానం కీలక నిర్ణయం
- అధికారిక ప్రకటన కోసం పార్టీ శ్రేణుల ఎదురుచూపులు



**ముద్ర, హైదరాబాద్:**
తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక మార్పులకు రంగం సిద్ధమవుతోందా? రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా కొనసాగుతున్న మీనాక్షి నటరాజన్ స్థానంలో సీనియర్ నేత, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ముకుల్ వాస్నిక్‌ను నియమించే అంశం ప్రస్తుతం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మీనాక్షి నటరాజన్ స్టడీ టూర్‌లో భాగంగా లండన్ వెళ్లనున్న నేపథ్యంలో.. దాదాపు పది నెలల పాటు ఆమె రాష్ట్రానికి అందుబాటులో ఉండే అవకాశం లేకపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై అధిష్ఠానం దృష్టి సారించినట్లు సమాచారం.

**హైకమాండ్ దృష్టిలో వాస్నిక్**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ.. పార్టీలో అంతర్గత విభేదాలు, వర్గపోరు, నాయకుల మధ్య సమన్వయ లోపం వంటి అంశాలు అధిష్ఠానానికి సవాలుగా మారుతున్నాయి. ఇదే సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు, గ్రేటర్ ఎన్నికలు సమీపిస్తుండటంతో పార్టీని సమన్వయంతో నడిపించగల సీనియర్ మిగతా 02లో

## 22ఏపై హైలెవల్ కమిటీ

### సర్కార్ కీలక నిర్ణయం

- సమస్యలకు చెక్ పెట్టేలా హైలెవల్ కమిటీ!
- ఛైర్మన్‌గా సీసీఎల్‌ఏ కమిషనర్ లోకేశ్ కుమార్
- ఇద్దరు ఉన్నతాధికారులు సభ్యులుగా నియామకం
- భూ యజమానుల విజ్ఞప్తుల పరిశీలన
- క్షేత్రస్థాయి సమస్యలపై కమిటీ దృష్టి
- పరిష్కారానికి కార్యాచరణ రూపొందించనున్న కమిటీ

02









### దుగరాజపట్నంలో

## గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్

### ఎండీఎల్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం

- ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఎంవోయూ
- రూ.15,000 కోట్ల పెట్టుబడి.. 45 వేల మందికి ఉపాధి అవకాశాలు
- ఏడాదికి 12 లక్షల టన్నుల నౌకల నిర్మాణ సామర్థ్యం

03



ఇదీ AI ముద్ర



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 19.09.2026
www.mudranews.in | @mudranews



## కళ్లు మంటగా ఉంటే...



చల్లని నీటితో కళ్లను శుభ్రంగా కడుక్కోండి.కొద్దిసేపు స్క్రీన్‌లకు దూరంగా ఉండి కళ్లకు విశ్రాంతి ఇవ్వండి.కళ్లను రుద్దకండి.దుమ్ము లేదా పొగకు దూరంగా ఉండండి.మంట ఎక్కువగా ఉంటే, కంటి నొప్పి/ఎర్రదనం లేదా చూపు మసకబారితే కంటి వైద్యుడిని సంప్రదించండి.

# దానం నాగేందర్‌కు షాక్

**(మొదటి పేజీ తరువాయి)**
స్పీకర్, ఎన్నికల కమి షన్‌కు సమాచారం ఇచ్చింది.

**హైకోర్టు తీర్పుపై స్పందించిన కేటీఆర్**
దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. సత్య మేవ జయతే అంటూ ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. పార్టీ ఫిరాయించిన మిగితా వారికీ ఇదే పరిస్థితి పడుతుందన్నారు.

**హైకోర్టు తీర్పు.. కాంగ్రెస్ పార్టీకి చెంపదెబ్బ**
హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పందించారు. బీఆర్ఎస్ పార్టీకి విజయం లభించిందన్నారు. అమ్ముడుపోతే అనర్హత తప్పదని తాము గతం లోనే చెప్పామన్న కౌశిక్ రెడ్డి, హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంపదెబ్బ అని పే ర్కొన్నారు. మిగిలిన 8 మందిపైనా అనర్హత వేటు పడేవరకు పోరాటం కొనసాగిస్తా మన్నారు. ఉపఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తుందని కౌశిక్‌రెడ్డి తెలిపా రు. అధికారం ఉందని విర్రవీగితే ఎదురుదెబ్బలు తప్పవని అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో.. చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.

# సిద్దిపేటలో హైటెన్షన్



**ముద్ర, మెదక్:**
సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి భూముల వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసరాల్లోని భూము లపై రెవెన్యూ శాఖ విచారణను ముమ్మరం చేసింది. 388 ఎకరాల భూముల లెక్క తేల్చేందుకు అధికారులు రెండో రోజు రంగంలోకి దిగగా.. మరోవైపు కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్సీలు సిద్దిపేటకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. దీంతో ఎర్రవల్లి నుంచి సిద్దిపేట వరకు రాజకీయ వేడి పెరిగింది.

**325 సర్వే నంబర్‌పై ఫోకస్..**
మర్కుక్ మండలం ఎర్రవల్లి శివారులోని వెంకటాపూర్, వరదరాజ్‌పూర్ గ్రామాల సరిహద్దుల్లో ఉన్న 325 సర్వే నంబర్ భూములపై రెవెన్యూ అధికారులు దృష్టి సా రించారు. ఈ సర్వే నంబర్‌లోని సుమారు 388 ఎకరాల భూముల స్వభావం, విస్తీర్ణం, హద్దులను అధికారులు పరిశీలిస్తున్నారు. గురువారం మూడు గ్రామాల సరిహద్దులను గుర్తించి మార్కింగ్ చేసిన అధికారులు.. రెండో రోజు శాటిలైట్ మ్యాపింగ్ సహా అందుబాటులో ఉన్న రికార్డులతో భూముల విస్తీర్ణాన్ని నిర్ధారించే ప్రక్రియ చేపడుతున్నారు. రెవెన్యూ అధికారులు గత రికార్డులు, ప్రస్తుత రెవెన్యూ నమోదులను పోల్చి భూముల హక్కులు, స్వాధీనం, అసైన్డ్ భూముల వివరాలను పరిశీలిస్తున్నట్లు రిపోర్టులు పేర్కొంటున్నాయి.

**సిద్దిపేటకు కాంగ్రెస్ నేతలు**
ఇదే సమయంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్సీలు సిద్దిపేట పర్యటనకు సిద్ధమయ్యారు. అసెంబ్లీ నుంచి ఉదయం 10 గంటలకు ఆర్టీసీ బస్సుల్లో బయలు దేరి నేరుగా సిద్దిపేట కలెక్టరేట్‌కు వెళ్లనున్నట్లు సమాచారం. మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసరాల్లోని అసైన్డ్ భూములపై సమగ్ర విచారణ జరపాలని జిల్లా కలెక్టర్, గజ్వేల్ ఆర్డీవోను కలిసి వినతిపత్రం ఇవ్వనున్నారు. అలాగే రంగనాయక సాగర్ వద్ద మాజీ మంత్రి హరీశ్‌రావుకు సంబంధించిన ఫామ్‌హౌస్ భూముల పైనా విచారణ జరపాలని కాంగ్రెస్ నేతలు కలెక్టర్‌ను కోరనున్నట్లు తెలుస్తోంది. ఎర్రవల్లి 325 సర్వే నంబర్‌లోని 388 ఎకరాల భూములపై పూర్తి వివరాలను బయటకు తేవాలని వారు డిమాండ్ చేయనున్నారు. కాంగ్రెస్ ఎంపీలు ఎర్రవల్లి భూములపై సమగ్ర విచారణ జరుపుతామని ఇప్పటికే ప్రకటించారు.

# మా ఆస్తులన్నీ తీసుకో

**ముద్ర, హైదరాబాద్ :**
తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఆస్తుల ఆరోపణల వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోం ది. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబానికి ఏకంగా రూ. లక్ష కోట్ల ఆస్తులు ఉన్నాయంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరుసగా చేస్తున్న వ్యాఖ్యలపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వినూత్న రీతిలో ఎదురుదాడికి దిగారు. ఏసీబీ ప్రత్యేక కోర్టుకు హాజరైన అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, సీఎం ఆరోపణ లను తీవ్రంగా ఖండిస్తూ నేరుగా ఒక బహిరంగ సవాల్ విసిరారు.

**రూ. 99 వేల కోట్లతో హామీలు నెరవేర్చుకోండి**
'మా కుటుంబానికి రూ. లక్ష కోట్ల ఆస్తులు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే చెప్తున్నారు. నేను ఆయనకో మంచి ఆఫర్ ఇస్తున్నా.. రూ. లక్ష కోట్లు వద్దు, కేవలం రూ. 1,000 కోట్లు మాకు ఇచ్చి మా కుటుంబ ఆస్తులన్నింటినీ ఆయనే సొంతం చేసుకోవచ్చు. ఆ తర్వాత మిగిలే రూ. 99 వేల కోట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన రైతు భరోసా, రూ. 2 లక్షల రుణమాఫీ, మహిళలకు నెలకు రూ. 2,500 మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ హామీలను నెరవేర్చుకోవచ్చు" అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం.. ఆ వైఫల్యాల నుంచి జనం దృష్టి మళ్లించేందుకే తమ కుటుంబంపై అసత్య ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు.

**ఫార్ములా-ఈ రేసు.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్!**
ఫార్ములా–ఈ రేసు కేసుపై స్పందిస్తూ, హైదరాబాద్ నగరాన్ని ఎలక్ట్రిక్ వాహన రంగానికి ప్రపంచ స్థాయి కేంద్రంగా మార్చాలనే మంచి ఉద్దేశంతోనే ఆనాడు ఈ పోటీలను ఏర్పాటు చేశామని కేటీఆర్ స్పష్టం చేశారు. పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు మోటార్ స్పోర్ట్స్‌ను ప్రోత్సహించడానికి లండన్ వరకు వెళ్తుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం రాజకీయ కక్ష సాధింపుతో హైదరాబాద్‌కు వచ్చిన అంతర్జాతీయ ఈవెంట్‌ను రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయస్థానాలపై తమకు పూర్తి నమ్మకం ఉందని, ఎన్నిసార్లు పిలిచినా విచారణకు సహకరిస్తామని, చివరికి న్యాయమే గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
కోర్టు విచారణ వాయిదా!
హెచ్ఎండిఏ నిధుల బదిలీలో నిబంధనలు పాటించలేదంటూ ఏసీబీ నమోదు చేసిన కేసులో కేటీఆర్‌తో పాటు అప్పటి ప్రభుత్వ అధికారులు అరవింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డి తదితరులు శుక్రవారం నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను అక్టోబర్ 30కి వాయిదా వేసింది. పాలనను పక్కనబెట్టి ప్రతిపక్షాలను వేధించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెప్తారని కేటీఆర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# నెక్ట్స్ ఎవరు?

**(మొదటి పేజీ తరువాయి)**
ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దానం నాగేం దర్‌పై అనర్హత వేటు వేయాలని కో రుతూ పిటిషన్లు దాఖలు చేశారు. స్పీకర్ మాత్రం వారి పిటిషన్లను తిర స్కరించారు. ఆ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ పిటిషనర్లు హైకోర్టును ఆశ్ర యించారు. తాజాగా హైకోర్టు స్పీక ర్ నిర్ణయాన్ని పక్కనపెట్టి దానం నా గేందర్‌ను అనర్హుడిగా ప్రకటిం చింది.

**మిగిలిన 8 మంది ఎమ్మెల్యేల సంగతేంటి?**
ఇక్కడే తెలంగాణ రాజకీయాల్లో అస లు చర్చ మొదలైంది. కాంగ్రెస్‌లో చేరిన ఇతర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కూడా ఫిరాయింపు ఆరోపణలకు సంబంధించి అనర్హత పిటిషన్లు పెం డింగ్‌లో ఉన్నాయి. దానం నాగేంద ర్ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఆ కేసులపై కూడా రాజకీయంగా ఆసక్తి పెరిగింది. అయితే మిగిలిన ఎమ్మెల్యేలందరిపై కూడా ఇదే తీర్పు తప్పనిసరిగా వ స్తుందని ఇప్పుడే చెప్పలేం. ప్రతి కేసు లో ఉన్న వాస్తవాలు, ఆధారాలు, పి టిషన్ల స్వభావం, సంబంధిత ఎమ్మె ల్యేల చర్యలను విడివిడిగా పరిశీలిం చాల్సి ఉంటుంది. అయినప్పటికీ దా నం కేసు తీర్పు ఇతర ఫిరాయింపు కేసుల్లో న్యాయపరమైన వాదనలకు ప్రాధాన్యత కలిగించే పరిణామంగా మారింది. బీఆర్ఎస్ నేతలు మాత్రం దానం నాగేందర్‌కు ఎదురైన పరిణా మం మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యే లపై కూడా ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. అందుకే "ఆ 8 మం ది ఎమ్మెల్యేల్లో టెన్షన్" అనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది.

**ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక?**
హైకోర్టు తీర్పుతో ఖైరతాబాద్ అసెం బ్లీ స్థానం ఖాళీ అయినట్లుగా పరిగ ణించే పరిస్థితి ఏర్పడింది. దీంతో తదుపరి దశలో ఉప ఎన్నిక నిర్వహ ణకు సంబంధించిన ప్రక్రియపై ఆస క్తి నెలకొంది. ఉప ఎన్నిక జరిగితే అది కేవలం ఒక నియోజకవర్గ ఎన్ని కగానే కాకుండా పార్టీ ఫిరాయింపు ల అంశంపై ప్రజాభిప్రాయాన్ని ప్రతి బింబించే రాజకీయ పోటీగా మారే అవకాశం ఉంది. అదే సమయంలో దానం నాగేందర్ ఈ తీర్పును సు ప్రీంకోర్టులో సవాల్ చేసే అవకాశం ఉందన్న చర్చ కూడా ఉంది. అటు వంటి పరిణామం చోటుచేసుకుంటే తదుపరి న్యాయపోరాటం ఎలా సా గుతుందనేది కీలకంగా మారుతుం ది. ఈ నేపథ్యంలో ప్రత్యర్థి పక్షాలు కూడా న్యాయపరమైన తదుపరి చర్య లకు సిద్ధమవుతున్నాయి.

**తెలంగాణ రాజకీయాలపై ప్రభావం ఎంత?**
తెలంగాణ ఏర్పడిన తర్వాత ఒక ఎ మ్మెల్యేపై అనర్హత వేటు విషయంలో హైకోర్టు నుంచి ఇలాంటి తీర్పు రావడం ఇదే తొలిసారిగా వార్తల్లో నిలిచింది. దీంతో పార్టీ ఫిరాయిం పుల అంశం మరోసారి రాష్ట్ర రాజకీ యాల కేంద్రబిందువుగా మారింది. దానం నాగేందర్ కేసులో హైకోర్టు తీర్పు ఒక వ్యక్తి ఎమ్మెల్యే పదవికే పరిమితం కాకుండా పార్టీ మారిన ఇతర ఎమ్మెల్యేలపై కొనసాగుతున్న న్యాయపరమైన వివాదాలపై కూడా దృష్టిని మళ్లించింది. ముఖ్యంగా స్పీ కర్ నిర్ణయాలను న్యాయస్థానాలు ఎలా పరిశీలించగలవన్న అంశంపై కూడా ఈ తీర్పు చర్చకు దారితీసిం ది. ఇక ముందున్న రోజుల్లో ఖైరతా బాద్ ఉప ఎన్నికపై ప్రక్రియ, దానం నాగేందర్ తదుపరి న్యాయపరమైన అడుగులు, అలాగే మిగిలిన ఫిరా యింపు ఎమ్మెల్యేల కేసుల్లో వచ్చే పరిణామాలు తెలంగాణ రాజకీయా లను మరింత వేడెక్కించే అవకాశ ముంది. ప్రస్తుతం మాత్రం దానం నాగేందర్‌పై వచ్చిన తీర్పు.. పార్టీ ఫి రాయింపుల అంశంలో తెలంగాణ రాజకీయాలకు కీలక మలుపుగా మారింది.

# పాక్‌లో ఇంధన సంక్షోభం..




**ముద్ర, ఢిల్లీ :**
పాకిస్థాన్ ఇంధన సంక్షోభంలో కూరుకుపోతోంది. పశ్చి మాసియాలో పరిస్థితులు ఇంకా సాధారణ స్థితిలోకి రాక పోవడంతో ఇంధన కొరతతో నానా అవస్థలు పడుతోం ది. ఈ క్రమంలోనే ప్రధాని షెహబాజ్ షరీఫ్ నేతృత్వం లోని క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే ఫ్యూయల్ అలవెన్సుల్లో 50 శాతం కోత విధించింది. ఇతర అలవెన్సుల్లోనూ 5శాతం తగ్గి స్తున్నట్లు ప్రకటించింది. అయితే, ఆర్మీ, లా ఎన్‌ఫోర్స్ మెంట్‌తోపాటు అత్యవసర సేవలు అందించేవారికి మిన హాయింపు ఇచ్చింది. పెళ్లిళ్లలో కేవలం ఒకే ఒక్క వంట కంతో సరిపెట్టాలని కోరింది.
అధికారిక విదేశీ పర్యటనలపై మూడు నెలల పాటు నిషే ధం విధించింది. కేంద్ర మంత్రులు, ప్రభుత్వ సలహాదారు లు, అధికారులు అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తే.. ఎకానమీ క్లాస్‌లోనే ప్రయాణించాలని షరతు పె ట్టింది. వీలైనంత వరకు వర్చువల్‌గానే సమావేశాలు ఏ ర్పాటు చేసుకోవాలని అధికార యంత్రాంగాన్ని కోరింది. విదేశీ అతిథులు వచ్చిన సందర్భాల్లో మినహా.. అధికా రిక విందులపైనా నిషేధం కొనసాగనుంది. సెమినార్లు, శిక్షణ కార్యక్రమాలు, కాన్ఫరెన్స్‌ల పేరిట అనవసరపు ఖ ర్చులు చేయరాదని స్పష్టం చేసింది. అంతేకాకుండా, దు కాణాలు, వాణిజ్య సముదాయాలను రాత్రి 9 గంటల లోపే మూసివేయాలని కోరింది. రెస్టారంట్‌లు, కేఫ్‌లను మాత్రం రాత్రి 11 గంటల వరకు నిర్వహించేందుకు అవకాశం ఇచ్చింది.

**మార్చిలోనూ ఇదే తరహా చర్యలు**
ఇదే తరహా పొదుపు చర్యలను పాకిస్థాన్ గత మార్చి లోనూ విధించింది. పాఠశాలలను రెండు వారాల పాటు మూసివేసింది. ప్రభుత్వ అధికారులు ఇంటి నుంచే పని చేసేలా ప్రోత్సహించింది. ఐటీ, టెలికం కంపెనీలు కూ డా తమ ఉద్యోగులు ఇంటి నుంచి పని చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. మార్చి 23న జరగాల్సిన రిపబ్లిక్ డే పరేడ్‌ను కూడా రద్దు చేసిందంటే అక్కడి పరి స్థితి ఆందోళనకరంగా ఉందో అంచనా వేయొచ్చు.

**పాక్‌కు ఎందుకింత గడ్డు పరిస్థితి?**
ఫిబ్రవరిలో అమెరికా, ఇరాన్ మధ్య ప్రత్యక్ష యుద్ధం మొ దలైనప్పటి నుంచి పాకిస్థాన్ ఇబ్బందుల్లో పడింది. పాకి స్థాన్‌కు అవసరమైన చమురు అవసరాల్లో దాదాపు 85 శాతం సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచే దిగుమతి అవుతుంది. అది కూడా కీలకమైన హ ర్మూజ్ జలసంధి ద్వారానే రవాణా జరుగుతుంది. యు ద్ధం నేపథ్యంలో హర్మూజ్ మూసివేతతో పాక్‌కు ముడి చమురు రవాణా నిలిచిపోయింది. దీంతో ఇప్పటికే బల హీనంగా ఉన్న పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి మరింత ఆందో ళనకరంగా మారింది.

# తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌ఛార్జ్?

**(మొదటి పేజీ తరువాయి)**
నేత అవసరమ ని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ముకుల్ వాస్నిక్ పేరు ప్రధా నంగా వినిపిస్తోంది. మహారాష్ట్రకు చెందిన వాస్నిక్ రాజ్య సభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేశారు. ఎన్ఎస్ యూఐ, యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యత లు నిర్వర్తించిన ఆయనకు పార్టీ సంస్థాగత వ్యవహారాల పై సుదీర్ఘ అనుభవం ఉంది. గుజరాత్, రాజస్థాన్, మధ్య ప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో పార్టీ బాధ్యతలు నిర్వహించిన అనుభవం కూడా ఆయనకు ఉంది.

**రేవంత్–సీనియర్ల మధ్య 'వంతెన'?**
తెలంగాణ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గా నికి, పాత తరం సీనియర్ నేతలకు మధ్య నెలకొన్న విభే దాలను తగ్గించడం కొత్త ఇన్‌ఛార్జ్‌కు ప్రధాన బాధ్యతగా మారే అవకాశం ఉంది. ఇరు వర్గాలతోనూ సమన్వయం సాధించగల నేతగా వాస్నిక్‌ను అధిష్ఠానం పరిగణిస్తున్న ట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పార్టీ–ప్రభుత్వం మధ్య సమన్వయం, నామినేటెడ్ పదవుల భర్తీ, కార్పొరే షన్ చైర్మన్ల నియామకాలు, జిల్లా స్థాయిలో కేడర్‌కు ప్రా ధాన్యత వంటి అంశాలపై కొంతమంది సీనియర్లలో అ సంతృప్తి ఉన్నట్లు చర్చ ఉంది. ఈ సమస్యలకు పరిష్కా రం చూపడంతో పాటు పార్టీ శ్రేణులను ప్రభుత్వంతో అ నుసంధానం చేయడం కొత్త ఇన్‌ఛార్జ్ ముందున్న మరో కీలక సవాలుగా మారనుంది.

**స్థానిక పోరే టార్గెట్!**
రాబోయే స్థానిక సంస్థలు, గ్రేటర్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అత్యంత కీలకంగా మారనున్నాయి. అభ్యర్థుల ఎంపిక, సీట్ల కేటా యింపు, నాయకుల మధ్య సమన్వయం, కేడర్‌ను ఎన్నిక లకు సిద్ధం చేయడం వంటి అంశాల్లో పక్కా వ్యూహం అవసరం. ఈ నేపథ్యంలో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వాస్నిక్ పేరు తెరపైకి రావడం ప్రాధాన్యత సంత రించుకుంది.

**సామాజిక సమీకరణాలపైనా ఫోకస్**
కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ, దళిత సామాజిక న్యాయ అం శాలను ప్రధానంగా ప్రస్తావిస్తున్న సమయంలో.. జాతీ య స్థాయిలో సీనియర్ దళిత నేతగా ఉన్న వాస్నిక్‌కు రాష్ట్ర బాధ్యతలు అప్పగిస్తే సామాజిక సమీకరణాల ప రంగానూ పార్టీకి ఉపయోగపడుతుందని కాంగ్రెస్ వర్గా ల్లో చర్చ జరుగుతోంది. మొత్తంగా.. తెలంగాణ కాంగ్రెస్ లో అంతర్గత విభేదాలకు చెక్ పెట్టడం, పార్టీ–ప్రభుత్వం మధ్య సమన్వయం పెంచడం, కేడర్‌లో ఉత్సాహం నిం పడం, రాబోయే ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేయడం వంటి బహుళ బాధ్యతలు కొత్త ఇన్‌ఛార్జ్‌పై పడనున్నా యి. ముకుల్ వాస్నిక్ నియామకంపై స్పష్టత వస్తే.. తెలం గాణ కాంగ్రెస్‌లో సంస్థాగతంగా కీలక మార్పులకు ఇది నాంది కావచ్చనే చర్చ పార్టీ వర్గాల్లో సాగుతోంది.

# 22ఏపై హైలెవల్ కమిటీ




**ముద్ర, హైదరాబాద్ :**
తెలంగాణలో సెక్షన్ 22–ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న భూ ముల సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాకు సంబంధించి భూ యజమానులు ఎదు ర్కొంటున్న ఇబ్బందులు, పెండింగ్ విజ్ఞప్తులను పరిశీలించి పరిష్క రించేందుకు హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనిపై ప్రభు త్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ముగ్గురు ఉన్నతాధికారు లతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్‌ను కమిటీ ఛైర్మన్‌గా నియమించారు. లా సెక్రటరీ పాపి రెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారు.
22–ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న అంశాలను కమిటీ స మగ్రంగా పరిశీలించనుంది. భూ యజమానులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలు, వారి విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన కార్యాచరణను రూపొందించనుంది. ఏళ్లుగా నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో వాటి క్రయవిక్రయాలు, రిజిస్ట్రే షన్ల విషయంలో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీపై భూ యజమాను ల్లో ఆశలు నెలకొన్నాయి. సమస్యలను వేగంగా పరిశీలించి పరి ష్కారం చూపే దిశగా కమిటీ పనిచేయనుంది. రెవెన్యూ శాఖ మం త్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించగా, తాజాగా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

# ఏళ్ల నిరీక్షణకు తెర..

**ముద్ర, హైదరాబాద్ :**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) కార్మికులు ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్న గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూ ల్ ఎట్టకేలకు విడుదలైంది. ఈ ఎన్నికల నిర్వహణ కోసం కార్మిక సంఘాలు దీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో, యాజమా న్యం ఎట్టకేలకు తేదీలను ఖరారు చేసింది. అక్టోబర్ 9న పోలింగ్ నిర్వహించి, అక్టోబర్ 17న ఫలితాలను వెల్లడించనున్నారు. ప్రక టించిన షెడ్యూల్ ప్రకారం, సెప్టెంబర్ 21 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆర్టీసీలో చివరిసారిగా 2016 జులై 19న గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. వాస్తవానికి 2018లోనే ఈ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, అప్పటి ప్రభుత్వం వీటిని జరపలేదు. దీంతో కార్మికుల నిరీక్షణ సుదీర్ఘంగా కొనసాగింది.
ఈ ఎన్నికల్లో విజయం సాధించి గుర్తింపు పొందే సంఘానికే కా ర్మికుల వేతనాలు, బోనస్‌లు, డీఏ, సర్వీస్ నిబంధనల వంటి కీలక అంశాలపై యాజమాన్యంతో మరియు ప్రభుత్వంతో అధికారికం గా చర్చలు జరిపే హక్కు ఉంటుంది. అందుకే ఈ ఎన్నికలను కా ర్మిక సంఘాలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నాయి. రాష్ట్ర, రీజనల్ స్థాయిలకు వేర్వేరు బ్యాలెట్ పత్రాలతో ఈ ఎన్నికలు నిర్వ హిస్తారు. రీజనల్ స్థాయిలో ఆఫీసర్ హోదాలో ఉన్నవారు మినహా, మిగిలిన కార్మికులు, ఉద్యోగులందరూ తమ ఓటు హక్కును విని యోగించుకోనున్నారు. తాజా షెడ్యూల్ విడుదలవడంతో ఆర్టీసీలో ఎన్నికల సందడి మొదలైంది.



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 19.09.2026
www.mudranews.in | @mudranews



## గణపతి నవరాత్రులు ప్రత్యేకతలు

గణేష్ ఉత్సవాల్లో లడ్డూ వేలం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. గణపతికి నైవేద్యంగా సమర్పించిన లడ్డూను వేలం వేయగా భక్తులు ఉత్సాహంగా పాల్గొంటారు. లడ్డూ దక్కితే అదృష్టం, శుభం కలుగుతుందనే నమ్మకంతో పోటీ పడుతుంటారు.



## ఖేలో గణేశా మండపంలో జితేందర్ రెడ్డి పూజలు



**ముద్ర, హైదరాబాద్** : తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'ఖేలో గణేశా' వినాయక మండపంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఏపీ జితేందర్ రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, సిబ్బంది, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచనలేదు

**- దానం నాగేందర్**



**ముద్ర, హైదరాబాద్**: అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై దానం నాగేందర్ స్పందించారు. న్యాయస్థానం తీర్పు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నా.. సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదని తెలిపారు. ''ప్రజా క్షేత్రంలో, ఎన్నికల్లోనే కొట్లాడుతాం. ఎన్నికల్లో పోరాడటం నాకు కొత్త కాదు. పోరాటాలు చేసే ఈ స్థాయికి వచ్చా. ఎన్నికలు వస్తే.. ప్రజా క్షేత్రంలో పోరాడుతా.. విజయం సాధిస్తా'' అని దానం తెలిపారు.

## రైతు సంక్షేమంలో తెలంగాణ ఆదర్శం



**ముద్ర, హైదరాబాద్** : రైతు సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన సదరన్ జోనల్ అగ్రికల్చర్ కాన్ఫరెన్స్‌లో కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. రైతు నేస్తం కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి ప్రశంసించగా, 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కాఫీ టేబుల్ బుక్‌ను ఆవిష్కరించారు. రైతు భరోసా కింద ఇప్పటివరకు రూ.35,839 కోట్లు జమ చేశామని, 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్లతో రుణమాఫీ చేసినట్లు తుమ్మల తెలిపారు. పంటలకు ధర భద్రత కల్పించేందుకు ఎంఎస్‌పీ కంటే ధరలు తగ్గినప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కొనుగోళ్లు చేపట్టాలని కోరారు. ఆయిల్‌పామ్ గెలలకు టన్నుకు రూ.25 వేల కనీస గ్యారంటీ ధర ప్రకటించాలని, ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు.

## ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధం



**ముద్ర, హైదరాబాద్** : ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యతలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. శాసనసభలో ఎల్‌నినో అంశంపై జరిగిన స్వల్పకాలిక చర్చకు ఆయన సమాధానమిచ్చారు. తాగు నీటికి తొలి ప్రాధాన్యం ఇస్తూ, నిలబడిన పంటలకు నీరు అందించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రాజెక్టులవారీగా నీటి బడ్జెట్లు అమలు చేస్తున్నామని, కృష్ణా–గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన ఒక్క చుక్క నీటినీ వదులుకోబోమన్నారు. రాష్ట్ర రైతాంగ ప్రయోజనాల దృష్ట్యా తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై కేంద్రం, మహారాష్ట్రతో చర్చలు జరపాలని బీజేపీ నేతలను కోరారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు 90 శాతం పూర్తయిందన్న ప్రచారం అవాస్తవమని స్పష్టం చేశారు.

## చేనేతకు చేయూత.. రూ.13 లక్షల వ్యాపారం

**మసాబ్‌ట్యాంక్‌లో IPSOWA ఆధ్వర్యంలో వస్త్ర ప్రదర్శన**




**ముద్ర, హైదరాబాద్**: చేనేత, హస్తకళలకు మార్కెట్ కల్పించే లక్ష్యంతో ఐపీఎస్ అధికారుల సతీమణుల సంఘం (IPSOWA) ఆధ్వర్యంలో మసాబ్‌ట్యాంక్‌లోని పోలీసు అధికారుల మెస్‌లో వస్త్ర ప్రదర్శన నిర్వహించారు. 'థ్రెడ్స్ ఆఫ్ హోప్' పేరుతో జరిగిన ఈ ప్రదర్శనలో తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత కళాకారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. నారాయణపేట, గద్వాల్, పోచంపల్లి, మంగళగిరి, దుబ్బాక తదితర ప్రాంతాల సంప్రదాయ వస్త్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. IPSOWA అధ్యక్షురాలు లలితా ఆనంద్, కార్యదర్శి రీతూ జైన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శనకు మంచి స్పందన లభించింది. అధికారులు, వారి కుటుంబ సభ్యులు చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయడంతో సుమారు రూ.13 లక్షల మేర వ్యాపారం జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి చేనేత, హస్తకళాకారులకు మార్కెట్ అవకాశాలు కల్పిస్తామని IPSOWA వెల్లడించింది.

# వానల వేళ వేసవి మంటలు..

**ఎలినాన్ ప్రభావంతో 40 డిగ్రీలకు చేరువలో ఉష్ణోగ్రతలు**
**ఎండుతున్న ఖరీఫ్ పంటలు**



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం** : వర్షాకాలంలోనూ వేసవికాలాన్ని తలపించేలా భానుడు భగభగమండుతున్నాడు. సెప్టెంబరు నెలలో సాధారణంగా విస్తారంగా వర్షాలు కురవాల్సి ఉండగా, పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎలినాన్ ప్రభావంతో వాతావరణం అనూహ్యంగా మారిపోయింది. గత రెండు రోజులుగా పగటిపూట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల మార్కుకు చేరువవుతుండటంతో జనం విపరీతమైన వేడి, ఉక్కబోతతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. దాదాపు అన్ని జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 35 నుంచి 40 డిగ్రీల మధ్య నమోదవ్వగా, దాదాపు 20 జిల్లాల్లో ఏకంగా 37 డిగ్రీలను దాటాయి. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కాకరవాయిలో అత్యధికంగా 39.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత రికార్డైంది. గతేడాది ఇదే సమయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధికంగా 35 డిగ్రీలు నమోదవ్వగా, ఈసారి ఏకంగా 4 డిగ్రీలు అదనంగా నమోదు కావడం గమనార్హం.

మరోవైపు, భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ ప్రకటనతో ఆకాశం వంక ఆశగా చూసిన రైతాంగానికి నిరాశే మిగిలింది. ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో చేతికందే దశలో ఉన్న ఖరీఫ్ పంటలు పొలాల్లోనే వడబడిపోతున్నాయి. నీటిపారుదలపై నమ్మకంతో వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర దిగులు చెందుతున్నారు. వారం రోజుల క్రితం కురిసిన చినుకులతో కాస్త ఊరట లభించినా, ఆ వెంటనే మళ్లీ ఎండలు ముదిరిపోవడంతో రైతుల్లో ఆందోళన రెట్టింపైంది.

ఎండల దెబ్బకు పగటివేళల్లో రహదారులు నిర్జనంగా మారుతుండగా, వేడి వాతావరణం కారణంగా ఇళ్లలో కూలర్లు, ఏసీల వాడకం తిరిగి పెరిగి విద్యుత్ వినియోగం ఒక్కసారిగా పుంజుకుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు జనం కొబ్బరి బొండాలు, చెరకు రసం, శీతల పానీయాల దుకాణాలకు క్యూ కడుతున్నారు. వాతావరణంలో తేమ పెరిగి తీవ్ర డిహైడ్రేషన్ బారిన పడే ప్రమాదం ఉన్నందున ప్రజలు ఎక్కువగా ద్రవ పదార్థాలు తీసుకోవాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కేంద్ర సహకారం కోరిన సీఎం



**ముద్ర, హైదరాబాద్**: మాదాపూర్‌లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన–గ్రామీణ్ (PMAY-G) పథకం కింద తొలి విడతగా 2 లక్షల ఇళ్లను కేటాయించినందుకు కేంద్ర మంత్రికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. గత జూలైలో ఢిల్లీలో 11,56,915 మంది అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర డిమాండ్‌కు అనుగుణంగా మిగిలిన 9.56 లక్షల ఇళ్లను కూడా కేటాయించాలని కోరారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎల్నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను సీఎం కేంద్ర మంత్రికి వివరించారు. వర్షాలు తగ్గడంతో వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగం పెరిగిందని తెలిపారు. తాగునీరు, విద్యుత్ కొరత తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. వ్యవసాయ రంగంపై ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి అవసరమైన సహకారం అందించాలని కోరారు. రాష్ట్రంలో రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహిస్తున్నామని సీఎం తెలిపారు. పంట మార్పిడిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఇందుకు కేంద్రం సహకరించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందిస్తున్నామని చెప్పారు. సన్న వడ్ల సాగును ప్రోత్సహించేందుకు రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు వివరించారు. అలాగే 250 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్రూట్స్, వెజిటబుల్ మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నామని సీఎం తెలిపారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రూ.65.03 లక్షల కరెన్సీ నోట్లతో విఘ్నేశ్వరునికి అలంకరణ



**ముద్ర, ఖమ్మం** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సత్తుపల్లి పుర పరిధిలోని అవని వెంచర్‌లో కొలువైన గణనాథుడ్ని శుక్రవారం వరలక్ష్మీ పూజ సందర్భంగా రూ.65.03 లక్షల విలువైన కొత్త కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. వెంచర్‌కు చెందిన భక్తులు సుమారు 20 మంది రెండు రోజులపాటు శ్రమించి ఈ అలంకరణను రూపొందించారు. వెంచర్ వాసులంతా కలిసి నగదును సమకూర్చినట్లు నిర్వాహకులు తెలిపారు. రూ.500, 200, 100, 50, 20, 10 నోట్లతో తోరణాలు కట్టి అలంకరించారు. అవని వెంచర్‌లో 2021 నుంచి ఏటా గణనాథుని విగ్రహాన్ని ప్రతిష్ఠించి వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది భారీ మొత్తంలో కరెన్సీ నోట్లతో చేసిన అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పుర ప్రముఖులు, అవని వెంచర్, అయ్యగారిపేటకు చెందిన ప్రజలు గణనాథుడిని దర్శించుకుంటున్నారు.

## హెచ్ఆర్.డీసీఎల్ పనితీరుపై సమగ్ర విచారణ జరపాలి

**సీఎం రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ విజ్ఞప్తి**



**ముద్ర, హైదరాబాద్:** హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (HRDCL) పనితీరులో తీవ్రమైన అవకతవకలు చోటుచేసుకున్నాయన్న అనుమానాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరింది. ఈ మేరకు ఫోరం అధ్యక్షుడు ఎం. పద్మనాభరెడ్డి ముఖ్యమంత్రికి లేఖ రాశారు. హైదరాబాద్‌లో రహదారుల నిర్మాణం, నిర్వహణ బాధ్యతలను ఇప్పటికే GHMC, ఆర్అండ్‌బీ శాఖలు నిర్వహిస్తున్నప్పటికీ.. 2017 మార్చి 11న జారీ చేసిన జీఓ నంబర్ 106 ద్వారా HRDCLను ప్రత్యేక ప్రయోజన సంస్థ (SPV)గా ఏర్పాటు చేశారని లేఖలో పేర్కొన్నారు. ఆర్థిక సంస్థల నుంచి రుణాలు తీసుకుని HRDCL రోడ్డు పనులు చేపడుతోందని, అయితే సంస్థ రుణాలు, ఖర్చులు, పనుల వివరాల్లో తగినంత పారదర్శకత లేదని ఆరోపించారు.

2017లో సంస్థ ఏర్పడినప్పటి నుంచి దాదాపు రూ.5 వేల కోట్ల వరకు రుణాలు పొందినట్లు తెలుస్తోందని పద్మనాభరెడ్డి పేర్కొన్నారు. గత ఎనిమిదేళ్లలో HRDCL చేసిన ఖర్చులపై ఏజీ ద్వారా ఆడిట్ జరగలేదని తెలిపారు. 2025లో HRDCL సుమారు రూ.1,500 కోట్ల రుణం తీసుకుని మూడు దశల్లో పనులు చేపట్టిందని వివరించారు.

మొదటి దశలో టెండర్లు అంచనా కాంట్రాక్టు విలువ కంటే దాదాపు 7 శాతం తక్కువగా వచ్చాయని తెలిపారు. రెండో దశలో రూ.2 కోట్ల నుంచి రూ.42 కోట్ల వరకు అంచనా విలువ కలిగిన 13 పనులకు టెండర్లు పిలవగా, పలువురు చిన్న కాంట్రాక్టర్లు పాల్గొన్నారని పేర్కొన్నారు. పోటీ కారణంగా టెండర్ ధరలు అంచనా విలువ కంటే 4 నుంచి 18 శాతం వరకు తక్కువగా వచ్చాయని తెలిపారు. అయితే ఆ టెండర్లను రద్దు చేసి, 13 పనులను పెద్ద ప్యాకేజీలుగా విభజించి, నిబంధనలను మార్చి తిరిగి టెండర్లు పిలిచారని లేఖలో ఆరోపించారు. ప్యాకేజీ–1లో రూ.487.74 కోట్ల అంచనా విలువకు రూ.511.45 కోట్లు, ప్యాకేజీ–2లో రూ.571.42 కోట్ల అంచనా విలువకు రూ.594.22 కోట్లు కోట్ చేసినట్లు వివరించారు. తిరిగి పిలిచిన టెండర్లలో కేవలం ఇద్దరు కాంట్రాక్టర్లు మాత్రమే పాల్గొన్నారని తెలిపారు.తక్కువ ధరలకు వచ్చిన టెండర్లను రద్దు చేసి, పనులను పెద్ద ప్యాకేజీలుగా కలిపి తిరిగి టెండర్లు పిలవడం వల్ల ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడిందని ఫోరం పేర్కొంది. ప్రాథమిక పరిశీలనలో ఈ విధానం వల్ల ప్రభుత్వానికి సుమారు రూ.300 కోట్ల వరకు నష్టం జరిగి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై డైరెక్టర్ జనరల్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా సమగ్ర విచారణకు ఆదేశించాలని పద్మనాభరెడ్డి సీఎంను కోరారు. HRDCL రుణాలు పొందిన విధానం, నిధుల వినియోగం, ఆర్థిక–పరిపాలనా కార్యకలాపాలు, గతంలో తక్కువ ధరలకు వచ్చిన టెండర్ల రద్దుకు కారణాలు, పనులను పెద్ద ప్యాకేజీలుగా మార్చడం, టెండర్ నిబంధనల్లో చేసిన మార్పులు, అధిక ధరలకు టెండర్లు రావడానికి దారితీసిన పరిస్థితులను విచారించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి నష్టం జరిగినట్లు తేలితే దాని వివరాలను నిర్ధారించి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్

**ఎండీఎల్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం**
**ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఎంవోయూ**
**రూ.15,000 కోట్ల పెట్టుబడి... 45 వేల మందికి ఉపాధి అవకాశాలు**
**ఏడాదికి 12 లక్షల టన్నుల నౌకల నిర్మాణ సామర్థ్యం**

**ముద్ర, అమరావతి** : ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రముఖ షిప్‌బిల్డింగ్, మెరైన్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా మరో కీలక ముందడుగు పడింది. దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటుకు మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (MDL)తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో సచివాలయంలో ఎండీఎల్, నేషనల్ షిప్‌బిల్డింగ్ అండ్ హెవీ ఇండస్ట్రీస్ పార్క్–ఏపీ (NSHIP-AP) మధ్య అవగాహనా ఒప్పందం జరిగింది.

**రూ.15 వేల కోట్ల పెట్టుబడి**

దుగరాజపట్నంలో ఆధునిక గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ నిర్మాణం కోసం వచ్చే 5 ఏళ్లలో ఎండీఎల్ సుమారు రూ.15,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో సుమారు 45,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కలుగుతాయి. షిప్‌బిల్డింగ్‌తో పాటు అనుబంధ పరిశ్రమలు, మెరైన్ ఇంజినీరింగ్, లాజిస్టిక్స్, సర్వీసెస్ తదితర రంగాల్లో పెద్దఎత్తున ఉపాధి, పెట్టుబడులు వస్తాయి.



ఏడాదికి 12 లక్షల టన్నుల సామర్థ్యం

ప్రతిపాదిత షిప్‌యార్డ్ ఏటా 12 లక్షల గ్రాస్ టన్నుల (1.2 మిలియన్ GT) నౌకల నిర్మాణ సామర్థ్యంతో రూపుదిద్దుకోనుంది. భవిష్యత్ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సామర్థ్యాన్ని మరింత విస్తరించేందుకు కూడా వీలుంది. ట్యాంకర్లు, బల్క్ క్యారియర్లు, కంటైనర్ నౌకలు, ఎల్ఎన్‌జీ క్యారియర్లు, ఇతర భారీ ప్రత్యేక నౌకలను నిర్మించేలా ఈ షిప్‌యార్డ్‌ను అభివృద్ధి చేయనున్నారు. దీని ద్వారా దేశీయ అవసరాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్లకు కూడా నౌకలను నిర్మించే సామర్థ్యం రాష్ట్రానికి అందుబాటులోకి రానుంది.

**దుగరాజపట్నంలో సమగ్ర షిప్‌బిల్డింగ్ క్లస్టర్**

దుగరాజపట్నంలో షిప్‌బిల్డింగ్–కమ్–పోర్ట్ క్లస్టర్ అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. టెక్నో–ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్ట్ (TEFR) ప్రకారం షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ యార్డ్‌కు సుమారు రూ.29,254 కోట్లు, పోర్టు అభివృద్ధికి సుమారు రూ.9,513 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. పోర్టును కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేయనుండగా, షిప్‌బిల్డింగ్ క్లస్టర్‌ను కేంద్ర ప్రభుత్వ షిప్ బిల్డింగ్ డెవలప్మెంట్ స్కీం (SbDS) కింద అభివృద్ధి చేయనున్నారు. ఈ క్లస్టర్‌కు ఎండీఎల్‌ను యాంకర్ షిప్‌యార్డ్‌గా ఎంపిక చేశారు.

**దేశ షిప్‌బిల్డింగ్ లక్ష్యాలకు అనుగుణంగా..**

భారత్‌ను 2047 నాటికి ప్రపంచంలోని అగ్రశ్రేణి షిప్‌బిల్డింగ్ దేశాల్లో ఒకటిగా నిలబెట్టాలన్న జాతీయ లక్ష్యానికి దుగరాజపట్నం ప్రాజెక్టు దోహదపడనుంది. మారిటైమ్ అమృత్ కాల్ విజన్ 2047, కేంద్ర ప్రభుత్వ షిప్ బిల్డింగ్ డెవలప్మెంట్ స్కీం లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. ఈ ఒప్పంద కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎండీఎల్ సీఎండీ జగ్మోహన్, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్‌పర్సన్ జస్మీత్ సింగ్ బింద్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
www.mudranews.in
@mudranews
mudratv
శనివారం 19.09.2026



మీ 'ముద్ర' వేయండి

నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్నాడు 'దాశరథి'.. నైజాం పాలనలో 'బండెనక బండి కట్టి'.. పాటలతో ఉద్యమాన్ని రగిలించిన నేల ఇదీ.. తెలంగాణ రక్తంలోనే కవిత్వం ఉంది.. కవులు, కళాకారులకు ఈ నేల పుట్టినిల్లు.. అందుకే మీలోని రచయితను మేల్కొలపండి.. కవితలు, వ్యాసాలు, ఏవైనా సరే.. మేం ప్రచురిస్తాం.. మన 'ముద్ర'లో ఎడిటోరియల్ గా మీ భావాలను వ్యక్తీకరించండి..

మీ రచనలు పంపాల్సిన వాట్సాప్ నం.: +91 98496 23744
అలాగే ఈ-మెయిల్ కూడా చేయొచ్చు: mudradaily@gmail.com




# ఉద్యోగం వదిలేస్తున్నారు

## ప్రజెంట్ జెన్ జీ కథ



భారతీయ కార్పొరేట్ సెక్టార్‌లో ఉద్యోగులు రాజీనామాలకు నిరంతరం మారుతున్న వారి ప్రాధాన్యతలే ప్రధాన కారణమవుతున్నాయి. ముఖ్యంగా వర్క్–లైఫ్ బ్యాలెన్స్ (వృత్తి-వ్యక్తిగత జీవితాల సమతుల్యత) లోపించడమే ఉద్యోగులు రాజీనామాలు చేయడానికి కీలకంగా మారుతోంది. తాజాగా వెలువడిన 'రాండ్‌స్టాడ్ ఎంప్లాయర్ బ్రాండ్ రీసెర్చ్ ఇండియా రిపోర్ట్ 2026' ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది.

18 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్న 3,499 మంది జెన్ జీ ఉద్యోగుల అభిప్రాయాల ఆధారంగా రాండ్‌స్టాండ్ ఈ సమగ్ర సర్వేను నిర్వహించింది. ఇందులో భాగస్వాములైన వారిలో 44 శాతం మంది మిలీనియల్స్, 31 శాతం మంది జెన్–జీలు కాగా, 23 శాతం మంది జెన్–ఎక్స్ తరానికి చెందిన వారు ఉన్నారు.

### తరాల మధ్య ప్రాధాన్యతల వ్యత్యాసం

గతంలో ఉద్యోగ భద్రత, అధిక వేతనాలకు పెద్దపీట వేసిన 'జెనరేషన్ ఎక్స్'తో పోలిస్తే.. ప్రస్తుత నవతరం ఆలోచనా విధానంలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. జెన్–జీ, మిలీనియల్స్ వర్క్–లైఫ్ బ్యాలెన్స్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. మానసిక ప్రశాంతత, వ్యక్తిగత సమయం లభించని పక్షంలో ఎంతటి భారీ ప్యాకేజీనైనా వదులుకోవడానికి వీరు వెనుకాడటం లేదు.

### సర్వే వెల్లడించిన ముఖ్యాంశాలు

సుదీర్ఘ పనివేళలు, పని ప్రదేశాల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడి ఉద్యోగులను తీవ్ర అసంతృప్తికి గురిచేస్తున్నాయి. హైబ్రిడ్ లేదా రిమోట్ వర్క్ సౌలభ్యం లేకపోవడం కూడా ఉద్యోగ మార్పిడికి ఒక బలమైన కారణంగా మారుతోంది. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పణంగా పెట్టి కేవలం కెరీర్ గ్రోత్ వెనుక పడటానికి యువ ఉద్యోగులు సిద్ధంగా లేరని నివేదిక తేల్చింది.

### యాజమాన్యాలకు హెచ్చరిక

కార్పొరేట్ సంస్థలు కేవలం ఆకర్షణీయమైన జీతభత్యాలు మాత్రమే కాకుండా, సౌకర్యవంతమైన పని వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరం ఆసన్నమైందని ఈ నివేదిక హెచ్చరిస్తోంది. నైపుణ్యం కలిగిన మానవ వనరులను నిలుపుకోవాలంటే వర్క్–లైఫ్ బ్యాలెన్స్‌కు అనుకూలమైన విధానాలను రూపొందించడం సంస్థలకు అత్యంత కీలకమని రిక్రూట్‌మెంట్ రంగ నిపుణులు పేర్కొంటున్నారు.

# భారత్‌కు కొత్త వాణిజ్య పరీక్ష!

## అమెరికా 100% టారిఫ్ లతో గడ్డు పరిస్థితి

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాలపై గరిష్ఠంగా 100 శాతం వరకు టారిఫ్ విధించే అధికారాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కల్పించే బిల్లు అమెరికా కాంగ్రెస్‌లో ఆమోదం పొందడంతో భారత్–అమెరికా వాణిజ్య సంబంధాల్లో మరో కీలక మలుపు చోటుచేసుకుంది. ఈ బిల్లు భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే ప్రతి వస్తువుపై వెంటనే 100 శాతం పన్ను విధించినట్లు కాదు. అ ధ్యక్షుడికి అటువంటి టారిఫ్ విధించే అధికారాన్ని కల్పించడం దీని ఉద్దేశం. సెప్టెంబర్ 16న అమెరికా ప్రతినిధుల సభ బిల్లు ఆమోదించి ట్రంప్ ఆమోదానికి పంపింది.

**భారత్–అమెరికా చర్చలకు మరో పరీక్ష**

రష్యా నుంచి చమురు కొనుగోళ్ల విషయంలో అమెరికా ఆందోళనలను భారత్ ఇప్పటికే గుర్తించింది. అమెరికా ప్రతినిధులతో భారత అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారని, ఇంధన భద్రతతో పాటు దేశ వాణిజ్య ప్రయోజనాలను కాపాడుకుంటామని భారత్ స్పష్టం చేసింది. వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ కూడా రాబోయే జీ 20 వాణిజ్య మంత్రుల సమావేశంలో అమెరికా వాణిజ్య ప్రతినిధి జామీసన్ గ్రీర్‌తో ఈ అంశంపై చర్చించే అవకాశం ఉంది.

**ఫార్మా రంగం ఎందుకు కీలకం?**

భారత ఫార్మాస్యూటికల్ రంగానికి అమెరికా అత్యంత ముఖ్యమైన ఎగుమతి మార్కెట్. 2024–25లో భారత్ నుంచి మొత్తం 30.5 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి కాగా, అందులో అమెరికా వాటా సుమారు 34 శాతంగా ఉంది. భారత మందులు 190కుపైగా దేశాలకు చేరుతున్నప్పటికీ, అమెరికా, యూరప్ వంటి కఠిన నియంత్రణలు ఉన్న మార్కెట్లలో భారత ఫార్మా కంపెనీలకు స్థానం ఉంది. అమెరికా మార్కెట్‌లో భారత కంపెనీల ప్రధాన బలం జనరిక్ మందులు. తక్కువ ధరలో నాణ్యమైన మందులను భారీ స్థాయిలో తయారు చేయగల సామర్థ్యం భారత ఫార్మా పరిశ్రమకు ఉంది. అమెరికాలో ఉపయోగించే అనేక జనరిక్ మందుల సరఫరా చెయిన్ లో భారత కంపెనీలకు కీలక పాత్ర ఉంది.

**100 శాతం టారిఫ్ అంటే మందుల ధరలు కూడా పెరుగుతాయా?**

ఇక్కడే అసలు సమస్య ఉంది. అమెరికా నుంచి దిగుమతి చేసే కంపెనీపై అధిక సుంకం పడితే, ఆ అదనపు వ్యయాన్ని భారత తయారీదారు, అమెరికా దిగుమతిదారు లేదా వినియోగదారు.. ఎవరు భరిస్తారన్నది మార్కెట్ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ అధిక టారిఫ్ పూర్తిగా ధరలోకి బదిలీ అయితే అమెరికాలో భారతీయ మందుల ధరలు పెరిగే అవకాశం ఉంటుంది. అయితే జనరిక్ మందుల విషయంలో పరిస్థితి కొంత భిన్నంగా ఉంది. ఏప్రిల్ 2, 2026న అమెరికా ప్రకటించిన సెక్షన్ 232 ఫార్మా టారిఫ్‌లో పేటెంట్ పొందిన మందులు, వాటి సంబంధిత ఏపీఐ లపై 100 శాతం సుంకాన్ని ప్రకటించినప్పటికీ, జనరిక్ మందులు, బయోసిమిలర్లు, వాటి సంబంధిత ఇంగ్రిడియంట్లను ప్రస్తుతానికి ఆ టారిఫ్ నుంచి మినహాయించింది. అమెరికా ప్రభుత్వం ఈ మినహాయింపును భవిష్యత్తులో సమీక్షించవచ్చని పేర్కొంది.

సెక్షన్ 232 పేరుతో అమెరికా తీసుకుంటున్న చర్య సాధారణ టారిఫ్ విధానం కాదు. జాతీయ భద్రత పేరుతో దిగుమతులను నియంత్రించేందుకు అమెరికా అధ్యక్షుడికి కల్పించిన ప్రత్యేక అధికారమే సెక్షన్ 232. ప్రస్తుతం పేటెంట్ మందులపై 100శాతం వరకు సుంకం విధించిన అమెరికా.. జనరిక్ మందులను మాత్రం తాత్కాలికంగా మినహాయించింది. అయితే భవిష్యత్తులో జనరిక్స్‌పైనా ఈ సెక్షన్ ప్రయోగిస్తే భారత ఫార్మా పరిశ్రమకు అసలు సవాలు అక్కడే మొదలవుతుంది. అంటే భారత ఫార్మా రంగానికి తక్షణ సమస్య కంటే భవిష్యత్తులో జనరిక్ మందులపై అమెరికా తీసుకునే నిర్ణయం మరింత కీలకం.

**ఏపీఐల విషయంలో మరో సవాలు**

ఫార్మా రంగంలో మరో ముఖ్యమైన అంశం యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (ఏపీఐ). మందుల తయారీలో ఉపయోగించే ఏపీఐలు, ముఖ్యమైన రసాయనాలు (కీ స్టార్టింగ్ మెటీరియల్స్- కేఎస్ఎం), డ్రగ్స్ ఇంటర్మీడియట్స్ వంటి వాటి విషయంలో భారత్ కొంతవరకు దిగుమతులపై ఆధారపడుతోంది.

కేంద్ర వాణిజ్య శాఖ నివేదిక కూడా భారత్ వీటి విషయంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని గుర్తించింది.అమెరికా ఒకవైపు భారతీయ ఫార్మా ఉత్పత్తులపై టారిఫ్‌లు పెంచి, మరోవైపు ఏపీఐ సప్లయ్ చైన్ లపై కూడా కఠిన నిబంధనలు తీసుకొస్తే భారత కంపెనీల తయారీ వ్యయం పెరిగే అవకాశం ఉంటుంది. అందువల్ల సమస్య కేవలం అమెరికా మార్కెట్‌లో అమ్మకాలకే పరిమితం కాకుండా, ముడిసరుకు నుంచి తుది మందు వరకు మొత్తం సప్లయ్ చెయిన్ పై ప్రభావం చూపే అవకాశం ఉంది.

**అమెరికా కూడా భారత మందులపై ఆధారపడుతోంది.**

ఇక్కడ మరో కోణాన్ని విస్మరించలేం. భారతీయ ఫార్మా కంపెనీలకు అమెరికా పెద్ద మార్కెట్ అయినట్లే, అమెరికా ఆరోగ్య వ్యవస్థకు కూడా భారతీయ జనరిక్ మందుల సరఫరా ప్రాధాన్యమైనది. భారతదేశం ప్రపంచంలో పరిమాణంలో మూడో అతిపెద్ద ఫార్మా ఉత్పత్తిదారుగా ఉంది. భారత మందులు 200కు పైగా మార్కెట్లకు చేరుతున్నాయి. కాబట్టి భారీ టారిఫ్‌ల వల్ల భారత కంపెనీలకు మాత్రమే కాకుండా అమెరికా దిగుమతిదారులు, ఆసుపత్రులు, ఫార్మసీలు, ఆరోగ్య బీమా వ్యవస్థ, చివరకు రోగుల మందుల ఖర్చులపైనా ప్రభావం పడే అవకాశం ఉందని వాణిజ్య విశ్లేషణల్లో పరిగణించాల్సి ఉంటుంది. అయితే వాస్తవ ప్రభావం ఏ ఉత్పత్తులకు ఎంత టారిఫ్ వర్తిస్తుంది, కంపెనీలు ఎంతవరకు ధరను భరిస్తాయి, ప్రత్యామ్నాయ సరఫరాదారులు ఎంతమేరకు అందుబాటులో ఉంటారు అన్న అంశాలపై ఆధారపడి ఉంటుంది.

**భారత్ ఏం చేయాలి?**

ఈ పరిస్థితిలో అమెరికాతో చర్చల్లో జనరిక్ మందులకు ప్రత్యేక మినహాయింపు కోరడం భారత ఫార్మా రంగానికి ముఖ్యమైన అంశంగా ఉంటుంది. ఇప్పటికే ఫిబ్రవరి 2026లో విడుదలైన భారత్–అమెరికా సంయుక్త ప్రకటనలో, అమెరికా ఫార్మాస్యూటికల్స్‌పై సెక్షన్ 232 దర్యాప్తు ఫలితాలకు అనుగుణంగా జనరిక్ ఫార్మాస్యూటికల్స్, వాటి ఇంగ్రిడియంట్లపై భారత్‌కు చర్చల ద్వారా పరిష్కారం కల్పిస్తామని పేర్కొంది. అదే సమయంలో భారత ప్రభుత్వం అమెరికా మార్కెట్‌పై అధికంగా ఆధారపడటాన్ని తగ్గిస్తూ యూరప్, లాటిన్ అమెరికా, ఆఫ్రికా, మధ్యప్రాచ్యం, ఆసియా దేశాల్లో ఫార్మా మార్కెట్లను మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది. 2024–25లో భారత ఫార్మా ఎగుమతులు 30.5 బిలియన్ డాలర్లకు చేరడం, 200కుపైగా దేశాలకు మందులు ఎగుమతి చేయగల సామర్థ్యం ఉండటం ఈ విస్తరణకు బలమైన ఆధారం.

అమెరికా 100 శాతం టారిఫ్ అధికారం ఇప్పుడు భారత ఫార్మా పరిశ్రమకు వెంటనే 100 శాతం పన్ను భారం అని అర్థం కాదు. కానీ జనరిక్ మందులపై భవిష్యత్తులో అమెరికా విధానం ఎలా మారుతుందన్నది మాత్రం భారత ఫార్మా పరిశ్రమకు అత్యంత కీలకమైన అంశంగా మారింది. అదే సమయంలో ఏపీఐల దేశీయ తయారీని పెంచడం, ఎగుమతి మార్కెట్లను విస్తరించడం, అమెరికాతో ప్రత్యేక ఫార్మా ఒప్పందం సాధించడం ద్వారా భారత్ తన వాణిజ్య ప్రమాదాన్ని తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నాగేశ్వర రావు బల్లెడ
సీనియర్ జర్నలిస్ట్, హైదరాబాద్




# వ్యాపార రంగంలో జెన్ జీ ప్రభంజనం

భారతదేశ భవిష్యత్తును మార్చబోతున్న సరికొత్త తరం 'జెన్ జీ' (Gen Z) గురించి రెడ్‌సీర్ స్ట్రాటజీ కన్సల్టెంట్స్ సంస్థ ఆసక్తికరమైన నివేదికను విడుదల చేసింది. 1997 నుంచి 2012 మధ్య జన్మించిన వారిని 'జెన్ జీ' అని పిలుస్తారు. వీరు మన దేశ ఆర్థిక వ్యవస్థను.. ముఖ్యంగా కొనుగోలు రంగాలను ఎలా ప్రభావితం చేయబోతున్నారో తెలుసుకుందాం.

### భవిష్యత్తుపై అంచనా..

2030 నాటికి భారతదేశ జనాభాలో 27 శాతం మంది ఈ 'జెన్ జీ' తరానికి చెందిన వారే ఉంటారు. వీరు సుమారు 1.3 ట్రిలియన్ డాలర్ల (లక్షల కోట్లు) విలువైన వస్తువులను కొనుగోలు చేస్తారని అంచనా. వీరు కేవలం వస్తువులకే కాకుండా.. అనుభవాలకు, పర్యావరణ హితానికి, డిజిటల్ సౌకర్యాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు.



2030 నాటికి ఈ రంగంలో వీరు 19 బిలియన్ డాలర్ల మార్కెట్‌ను సృష్టిస్తారు. ప్రతి ఇద్దరు 'జెన్ జీ' యువతులలో ఒకరు తమ సంపాదనలో 20 శాతానికి పైగా అందాన్ని మెరుగుపరిచే వస్తువులకే ఖర్చు చేస్తున్నారు. గతంలో కంటే ఇప్పుడు వీరు వాడుతున్న వస్తువుల సంఖ్య రెట్టింపైంది. చర్మం, జుట్టు , శరీరం కోసం వేర్వేరు పద్ధతులను పాటిస్తున్నారు. వీరు ఒకే బ్రాండ్‌కు కట్టుబడి ఉండకుండా.. తమకు ఏది బాగా పని చేస్తుందో వాటినే ఎంచుకుంటున్నారు. అందం అనేది కేవలం మహిళలకే పరిమితం కాదని ఈ తరం భావిస్తోంది. ఐదేళ్లలో 'పురుషుల చర్మ సంరక్షణ' కోసం వెతికే వారి సంఖ్య 850 శాతం పెరిగింది. యువకులు కూడా మొటిమల నివారణ, హెయిర్ రిమూవల్, మేకప్ పట్ల ఆసక్తి చూపిస్తున్నారు.

### ఫ్యాషన్ రంగం..

2030 నాటికి ఫ్యాషన్ రంగంలో సగం వాటా వీరిదే ఉంటుంది. వీరు ఎక్కువగా 1,000 రూపాయల లోపు లభించే దుస్తులు, పాదరక్షలనే ఇష్టపడుతున్నారు. పాత తరం వారితో పోలిస్తే వీరు వస్తువులను ఎక్కువగా కొంటున్నప్పటికీ, ఒక్కో వస్తువుపై పెట్టే ఖర్చు మాత్రం తక్కువగా ఉంటోంది.

### ఆరోగ్యం, ఫిట్‌నెస్..

ఈ తరంలో మూడో వంతు మంది తమ ఆదాయంలో 20 శాతాన్ని ఫిట్‌నెస్, క్రీడల కోసం కేటాయిస్తున్నారు. ముఖ్యంగా క్రీడా దుస్తుల అమ్మకాలు ఏడాదికేడాది రెట్టింపు అవుతున్నాయి. ఆన్‌లైన్‌లో తక్కువ ధరలో దొరికే స్పోర్ట్స్ షూస్ వీరికి మొదటి ప్రాధాన్యత. ఆహారం విషయంలో కూడా వీరు జాగ్రత్తగా ఉంటున్నారు. వ్యాయామం చేసే వారిలో 40 శాతం మంది ప్రత్యామ్నాయ ప్రోటీన్ వనరులను ఎంచుకుంటున్నారు. మొత్తంగా.. 2030 నాటికి ఫిట్‌నెస్, క్రీడా రంగంలోనే 40 బిలియన్ డాలర్ల ఖర్చు ప్రభావితం చేస్తారు. ఈ తరం కేవలం కొనుగోలుదారులు మాత్రమే కాదు.. మార్కెట్ దిశను మార్చే శక్తిగా మారుతోంది.

# యూట్యూబ్‌లో షార్ట్ ఫిల్మ్స్ నుంచి హీరోగా

## సుహాస్ ఎమోషనల్ పోస్ట్

యూట్యూబ్‌లో షార్ట్ ఫిల్మ్స్ చేసుకునే స్థాయి నుంచి తనను కథానాయకుడిగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు నటుడు సుహాస్ కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా ఆయన నటించిన 'మండాడి' చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా అభిమానులనుద్దేశించి సుహాస్ భావోద్వేగంతో కూడిన లేఖను పోస్ట్ చేశారు. 'యూట్యూబ్‌లో షార్ట్ ఫిల్మ్స్ చేసే రోజుల నుంచి.. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, ఆపై హీరోగా ఎదిగే వరకు మీరు నాకు అండగా నిలిచారు. ఈ రోజు నేను ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కారణం మీ ప్రేమ, ప్రోత్సాహం, నాపై మీకున్న నమ్మకమే. మీరిచ్చిన గుర్తింపే నాకు ఎన్నో అవకాశాలకు తలుపులు తెరిచింది. అందులో భాగమే 'మండాడి' కూడా. నా పనితనాన్ని బట్టి మీరు నన్ను ఆదరించారు. కెరీర్ ప్రారంభంలో నాకు అండగా నిలిచి, నన్ను ఈ స్థాయికి చేర్చిన వారిని నేను ఎప్పటికీ మర్చిపోను. మీ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నా నటనతో మరింత కష్టపడి పనిచేస్తాను. 'మండాడి' సినిమాను, అందులో నా పాత్రను ఇంతగా ఆదరిస్తున్న అన్ని రాష్ట్రాల ప్రేక్షకులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు'' అని సుహాస్ తన లేఖలో పేర్కొన్నారు. సుహాస్, సూరి కీలక పాత్రల్లో రూపొందిన చిత్రం 'మండాడి'. స్పోర్ట్స్‌యాక్షన్ డ్రామాగా దర్శకుడు మతిమారన్ పుగళేంది దీనిని తీర్చిదిద్దారు. తమిళ, తెలుగు భాషల్లో విడుదలైన ఈ మూవీ ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌ను సొంతం చేసుకుంది.



సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
శనివారం 19.09.2026
www.mudranews.in | @mudranews



**గణపతి నవరాత్రుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు**



గణేష్ మండపాల వద్ద భక్తి గీతాలు, భజనలు, నృత్యాలు, సంగీత కార్యక్రమాలు, చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. నవరాత్రుల సమయంలో స్థానిక కళాకారులు, యువత ప్రతిభను ప్రదర్శిం చేందుకు ఇవి వేదికగా నిలుస్తాయి.

# సత్ఫలితాలిస్తున్న పోలీసు సిబ్బంది పునర్వ్యవస్థీకరణ

**376 మంది సిబ్బంది తిరిగి విధుల్లోకి..**
**103 వాహనాలు అందుబాటులోకి**
**పునర్వ్యవస్థీకరణతో రూ.90 కోట్లు ఆదా**



**ముద్ర, హైదరాబాద్, సెప్టెంబరు 18:** తెలంగాణ పోలీసు శాఖలో చేపట్టిన సిబ్బంది పునర్వ్యవస్థీకరణ, వనరుల హేతుబద్ధీకరణ సత్ఫలితాలిస్తున్నాయని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. వివిధ పదవీ విరమణ చేసిన ఉద్యోగుల వద్ద విధులు నిర్వహిస్తున్న 376 మంది పోలీసు సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకురావడంతో పాటు 103 వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ చర్యల ద్వారా ప్రభుత్వానికి సుమారు రూ.90 కోట్ల మేర ఆదా జరిగిందన్నారు.డీజీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన స్టాఫ్ ఆఫీసర్ల సమావేశంలో మానవ వనరుల ఆడిట్, పునర్వ్యవస్థీకరణపై ఆయన సమీక్షించారు. 20 బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, 7 ఫార్చ్యూనర్లు, 18 ఇన్నోవా క్రిస్టాలు, 58 ఇతర నాలుగు చక్రాల వాహనాలను తిరిగి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాల్లోని 573 మంది సిబ్బందికి చెల్లిస్తున్న 60 శాతం అదనపు చెల్లింపులను ఉపసంహరించడం ద్వారా సుమారు రూ.28.16 కోట్ల ఆదా జరిగినట్లు డీజీపీ వెల్లడించారు. గ్రేహౌండ్స్, ఎస్ఐబీ తదితర విభాగాల పునర్వ్యవస్థీకరణతో అదనంగా అందుబాటులోకి వచ్చిన సిబ్బందిని అవసరాన్ని బట్టి ఇతర విభాగాల్లో వినియోగించనున్నట్లు తెలిపారు.అక్టోబర్‌లో దక్షిణాది డీజీపీల సదస్సుదక్షిణాది రాష్ట్రాల డీజీపీల ప్రాంతీయ సదస్సుకు తెలంగాణ ఆతిథ్య మివ్వనున్న నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను డీజీపీ ఆదేశించారు. అక్టోబర్‌లో జరిగే సదస్సులో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వామపక్ష తీవ్రవాదం, వ్యవస్థీకృత నేరాలు, తీర ప్రాంత భద్రత, కొత్తగా ఉద్భవిస్తున్న నేర ధోరణులు తదితర అంశాలపై చర్చించనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 'ఫిట్ కాప్'పోలీసు సిబ్బంది ఆరోగ్యం, సంక్షేమంపై దృష్టి సారిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 'ఫిట్ కాప్' కార్యక్రమాన్ని అమలు చేయాలని డీజీపీ నిర్ణయించారు. ప్రాథమిక ఆరోగ్య పరీక్షలతో పాటు థైరాయిడ్, మధుమేహం, పోషకాహారం, ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించనున్నారు. ఆరోగ్య సమస్యలను తొలిదశలోనే గుర్తించి అవసరమైన వైద్య సహాయం అందించనున్నారు. ఆరోగ్యంగా ఉన్న పోలీసు సిబ్బంది విధులను మరింత సమర్థంగా నిర్వహించగలరని డీజీపీ పేర్కొన్నారు.ఐజీ, డీఐజీ పోస్టులు.. డీఎస్పీల పదోన్నతులపై సమీక్షరాష్ట్రంలో ఐజీ, ఆపై స్థాయిలో మొత్తం 48 పోస్టులు ఉండగా ప్రస్తుతం 24 పోస్టులు మాత్రమే అందుబాటులో ఉన్నాయని డీజీపీ తెలిపారు. డీఐజీ స్థాయిలో 11 పోస్టులు ఉండగా భవిష్యత్తులో మరో 10 పోస్టులు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. 1992, 1995, 1996 బ్యాచ్‌ల అధికారులకు అదనపు ఎస్పీలుగా పదోన్నతి కల్పించే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.సమావేశంలో హోంగార్డుల కొరత, పోలీసు నియామక ప్రక్రియ, ఐపీఎస్ అధికారుల నూతన సంఘం ఏర్పాటు, 'క్యూర్ ఏరియా' కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమాలు, పరిపాలన, బడ్జెట్, సంక్షేమ అంశాలపై కూడా సమీక్ష నిర్వహించారు.అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కార్యక్రమాలుఅక్టోబర్ 21న నిర్వహించే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని డీజీపీ సూచించారు. రక్తదాన శిబిరాలు, ఓపెన్‌హౌస్‌లు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం, బాలల భద్రత తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పోలీసుల త్యాగాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు పోలీసు శాఖకు, సమాజానికి మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమాల ఉద్దేశమని డీజీపీ తెలిపారు.

# బీసీల జనాభాను తక్కువగా చూపే కుట్ర

**కులగణనలో బీసీ ఉపకులాలను కూడా లెక్కించాలి**
**ప్రత్యేక కాలం ఉండాల్సిందే**
**మరో నాలుగు నెలల్లో కేంద్రం నిర్ణయం తీసుకోవాలి**
**తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



**ముద్ర, హైదరాబాద్:** బీసీ కులాల జనాభాను తక్కువగా చూపించే కుట్ర జరుగుతోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కేంద్రం చేపట్టే జనగణనలో బీసీ ఉపకులాలను కూడా లెక్కించాలని, కులానికి ప్రత్యేక కాలం ఉండాలని డిమాండ్ చేశారు. బంజారాహిల్స్‌లో ది యునైటెడ్ ఫోరం ఫర్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్, సకల జన సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పాలిటిక్స్ బియాండ్ క్యాస్ట్' సదస్సులో ఆమె మాట్లాడారు.దేశంలో ఎంతటి ఉన్నత స్థానాల్లో ఉన్నవారైనా కుల వివక్షకు గురవుతున్న సందర్భాలు ఉన్నాయని కవిత అన్నారు. రాష్ట్రపతి, స్పీకర్ వంటి ఉన్నత పదవుల్లో ఉన్నవారు సైతం కుల వివక్షను ఎదుర్కొన్న సందర్భాలను చూశామని, ఇంకా లక్షలాది మంది రోజూ ఈ వివక్షను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటీవల లంబాడాలకు ఇళ్లు ఇవ్వబోమంటూ బోర్డు పెట్టిన ఘటనను ప్రస్తావిస్తూ.. కులం ఆధారంగా ఇళ్లు ఇవ్వడం వంటి ఆలోచనా విధానం మారాల్సిన అవసరం ఉందన్నారు.కుల వివక్ష నిర్మూలనకు చట్టపరమైన చర్యలతో పాటు ప్రజల ఆలోచనా విధానంలో మార్పు రావాలని కవిత పేర్కొన్నారు. కులం అనేది అనేక కోణాలతో కూడిన సంక్లిష్ట సమస్య అని, దాని పరిష్కారానికి కూడా బహుముఖ చర్యలు అవసరమని అన్నారు. అన్ని కులాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించడంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి కులాన్ని సాధికారత చేయాలంటే ఆయా కులాల జనాభా ఎంత ఉందో ఖచ్చితంగా తెలియాల్సిన అవసరం ఉందని కవిత అన్నారు. కేంద్రం చేపట్టనున్న జనగణనలో ఓబీసీ కాలమ్‌తో పాటు ఉపకులాల వివరాలకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. ఒకే కులానికి వివిధ రాష్ట్రాల్లో భిన్నమైన హోదాలు ఉన్నందున ఉపకులాలను లెక్కించకపోతే ఆయా వర్గాల జనాభా తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు.కేంద్రం బీసీ అనే కాలమ్ మాత్రమే ఉంచే విధానం కాకుండా ఉపకులాల వివరాలను కూడా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. సరైన జనాభా గణాంకాలు ఉంటేనే సమర్థవంతమైన విధానాలను రూపొందించే అవకాశం ఉంటుందని అన్నారు. కులగణనలో స్పెల్లింగ్ తప్పిదాల వల్ల కూడా వేర్వేరు కులాలుగా నమోదయ్యే సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాబితాలు, స్పష్టమైన విధానం అవసరమని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 2027 జనగణన రెండో దశ ప్రశ్నావళి ఇప్పటికే ఆగస్టు 14, 2026న నోటిఫై చేసినట్లు అధికారిక జనగణన పోర్టల్ పేర్కొంటోంది. తెలంగాణ శాసనసభ కూడా సెప్టెంబర్ 11న బీసీ/ఓబీసీలకు ప్రత్యేక వర్గాన్ని చేర్చాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేసింది.కుల వివక్ష నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కవిత పిలుపునిచ్చారు.

## పాకిస్తాన్ దారుణంగా మోసం చేసింది..

# సౌదీ 'ఇజ్రాయెల్' శరణువేడింది

**ముద్ర డెస్క్**



మధ్యప్రాచ్యంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది.. చేసుకున్న 'మక్కా' ఒప్పందం ప్రకారం సౌదీ అరేబియాకు పాకిస్థాన్ నుంచి ఆశించిన స్థాయిలో సైనిక మద్దతు లభించకపోవడంతో.. రియాద్ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నట్లు సమాచారం. పాకిస్తాన్ నమ్మించి సౌదీ గొంతుకోసింది. దీంతో సౌదీ తన శత్రువైనా సరే.. ఇజ్రాయెల్ నుంచి సాంకేతిక సహాయం కోరినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

**హూతీలతో పెరుగుతున్న ముప్పు**

యెమెన్‌కు చెందిన ఇరాన్ మద్దతున్న హూతీ తిరుగుబాటు దారులు ఎర్ర సముద్ర ప్రాంతంలో కార్యకలాపాలను తీవ్రతరం చేసినట్లు సమాచారం. సౌదీపై డ్రోన్లు, క్షిపణులతో దాడులు జరపడంతో పాటు.. కీలకమైన సముద్ర మార్గాలపై తమ పట్టును పెంచుకునేందుకు హూతీలు ప్రయత్నిస్తున్నట్లు కథనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా బాబ్ ఎల్ మండెబ్ జలసంధి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన ప్రాంతం. ఎర్ర సముద్రం నుంచి అరేబియా సముద్రం వైపు వెళ్లే నౌకలకు ఈ మార్గం ఎంతో ముఖ్యమైనది. ఈ ప్రాంతంలో భద్రతా పరిస్థితులు దిగజారితే చమురు, ఇతర వాణిజ్య సరకు రవాణాపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

**పాకిస్థాన్ నుంచి ఆశించిన సాయం దక్కలేదా?**

సౌదీ అరేబియా, పాకిస్థాన్‌ల మధ్య చాలాకాలంగా సన్నిహిత రక్షణ సంబంధాలు ఉన్నాయి. మక్కా త్రైపాక్షిక రక్షణ ఒప్పందంలో పాకిస్థాన్, తుర్కియే, సౌదీ అరేబియాలు భాగస్వాములుగా ఉన్నాయి. అంతేకాకుండా సౌదీతో పాకిస్థాన్‌కు ప్రత్యేక రక్షణ సహకార ఒప్పందాలు కూడా ఉన్నాయి. అయితే యెమెన్‌లో హూతీలతో ప్రత్యక్షంగా పోరాడే విషయంలో పాకిస్థాన్ వెనుకడుగు వేసినట్లు కథనాలు వెల్లడిస్తున్నాయి. దీంతో సంక్షోభ సమయంలో తనకు అండగా నిలుస్తుందని భావించిన ఇస్లామాబాద్ నుంచి తగిన మద్దతు రాకపోవడంతో సౌదీ ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

**ఇజ్రాయెల్ వైపు సౌదీ చూపు?**

ఇజ్రాయెల్‌ను సౌదీ అరేబియా ఇప్పటికీ అధికారికంగా గుర్తించలేదు. ఇరు దేశాల మధ్య అధికారిక దౌత్య సంబంధాలు కూడా లేవు. అలాంటి పరిస్థితుల్లో ఇజ్రాయెల్ నుంచి సాంకేతిక సహాయం కోరినట్లు వస్తున్న వార్తలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. హూతీల డ్రోన్లు, క్షిపణులను ఎదుర్కోవడంలో ఇజ్రాయెల్‌కు ఉన్న అధునాతన నిఘా, వైమానిక రక్షణ సాంకేతికతపై సౌదీ ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అమెరికా సెంట్రల్ కమాండ్ మధ్యవర్తిత్వం వహిస్తూ ఇరు దేశాల మధ్య పరోక్ష సంప్రదింపులకు సహకరించినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

**అమెరికా పాత్ర కీలకం?**

సౌదీకి అమెరికాతో ఇప్పటికే బలమైన రక్షణ సంబంధాలు ఉన్నాయి. హూతీల ముప్పు నేపథ్యంలో సౌదీ భద్రతకు సంబంధించిన అంశాల్లో అమెరికా కీలక పాత్ర పోషిస్తోంది. ఇజ్రాయెల్ వద్ద ఉన్న సాంకేతిక సామర్థ్యాలను సౌదీకి అందుబాటులోకి తీసుకురావడంలో అమెరికా మధ్యవర్తిత్వం ఉపయోగపడే అవకాశం ఉందని విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

**మారుతున్న మధ్యప్రాచ్య సమీకరణాలు**

ఒకవైపు పాకిస్థాన్‌తో రక్షణ భాగస్వామ్యం కొనసాగుతుండగా.. మరోవైపు ఇజ్రాయెల్ సాంకేతిక సామర్థ్యాల వైపు సౌదీ చూస్తున్నట్లు వస్తున్న వార్తలు మధ్యప్రాచ్య భౌగోళిక రాజకీయాల్లో మారుతున్న సమీకరణాలకు సంకేతంగా భావిస్తున్నారు. హూతీల ముప్పు మరింత పెరిగితే సౌదీ అరేబియా తన భద్రత కోసం మరిన్ని దేశాలతో వ్యూహాత్మక సహకారాన్ని పెంచుకునే అవకాశం ఉంది. అదే జరిగితే ఇప్పటివరకు ప్రత్యర్థి శిబిరాలుగా కనిపించిన దేశాల మధ్య కూడా భద్రతా అవసరాల ఆధారంగా కొత్త రహస్య లేదా పరోక్ష సంబంధాలు ఏర్పడే అవకాశముంది.

## ఉగ్రవాదులను మొసళ్లతో చంపేస్తోంది..

**మోడీ సార్.. మనదేశంలోనూ ప్లాన్ చేయండి..**



**ముద్ర డెస్క్**

ఆయుధాలు అవసరం లేదు. శక్తివంతమైన బాంబులు కూడా అవసరం లేదు. జస్ట్ ముల్లును ముల్లుతోనే తీసినట్టు.. ఉగ్రవాదులను చంపేయడానికి గట్టి స్కెచ్ వేసింది ఆ దేశం. దీనికోసం భారీగా ఖర్చుపెట్టడం లేదు. కేవలం జంతువులను ఉపయోగిస్తుంది. అంతేకాదు, రెండవ కంటికి తెలియకుండా పని జరిగే విధంగా ప్లాన్లు చేస్తోంది.

**మొసళ్ళను నమ్ముకుంది**

ఇజ్రాయిల్ తెలుసు కదా. సాంకేతిక పరిజ్ఞానానికి.. ఆయుధపరిజ్ఞానానికి ప్రపంచానికే సరికొత్త పాఠాలు చెప్పే దేశం. ఎడారిలో వ్యవసాయం చేస్తుంది. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంటలు పండిస్తోంది. అంతేనా.. దేశాన్ని కాపాడుకునే విధానంలో ఏకంగా ఐరన్ డోమ్ లాంటి వ్యవస్థను ఏర్పాటు చేసుకుంది. అక్కడితోనే ఆగిపోలేదు ఇప్పుడు వేగంగా చుట్టూ ఉన్న శత్రువులకు గట్టి పాఠం చెప్పే విధంగా.. భవిష్యత్తు కాలంలో తమ జోలికి రాకుండా ఉండేందుకు మొసళ్ళ ను నమ్ముకుంది. తమ శత్రు దేశాల మీదికి వాటిని ప్రయోగించనుంది.

**వారిని క్రొకోడైల్స్ చంపి తినేస్తాయి**

ఇజ్రాయిల్ దేశానికి శత్రువులు చాలా ఎక్కువ. అందువల్లే తమ సెక్యూరిటీ ఏజెన్సీలు పట్టుకున్న ఉగ్రవాదులను అత్యంత కఠినమైన కారాగారాలలో బంధిస్తూ ఉంటుంది. అయితే వీరు పోలీసుల కళ్ళు కప్పి బయటపడకుండా ఉండేందుకు.. జైళ్ళ చుట్టూ కందకాలు తవ్విస్తోంది. వాటిల్లో క్రొకోడైల్స్ ను వదిలిపెడుతోంది. ఒకవేళ ఉగ్రవాదులు గోడ దూకి బయటకి పారిపోతే.. నేరుగా కందకాలలో పడతారు. వారిని క్రొకోడైల్స్ చంపి తినేస్తాయి. శత్రు శేషం.. రుణ శేషం మొత్తం క్లియర్ అవుతుంది. ఇదే ఆలోచనను ఇజ్రాయిల్ చేస్తోంది.

**గతంలో అమెరికా కూడా ఇదే ఆలోచన**

ఇజ్రాయిల్ కాకుండా గతంలో అమెరికా కూడా ఇదే ఆలోచన చేసింది. ట్రంప్ ప్రాంతంలో డీ టెన్షన్ సెంటర్ ఆధారంగా అప్పట్లో తెరపైకి అల్లిగెడర్ ఆల్కాట్రాజ్ అనే విధానం తెరపైకి వచ్చింది. దాని నుంచి స్ఫూర్తి పొందిన ఇజ్రాయిల్ నేషనల్ సెక్యూరిటీ మినిస్టర్ ఈ వ్యూహాన్ని తెరమీదకు తీసుకొచ్చారు. అత్యంత కఠినమైన భద్రత మధ్య సూపర్ మాక్సిమం జైళ్ళ చుట్టూ క్రొకోడైల్స్ ను ఏర్పాటు చేయాలనేది వారి ముఖ్య ఉద్దేశం.

**మరో కారణం కూడా**

ఇజ్రాయిల్ ఈ స్థాయిలో క్రొకోడైల్స్ ఏర్పాటు చేయాలని అనుకోవడం వెనుక మరో కారణం కూడా ఉంది. ఒకప్పుడు నైలునది ఆఫ్రికా, మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో విస్తరించి ఉండేది. అయితే ఆ నదిలో క్రొకోడైల్స్ ను విస్తారంగా వేటాడటం వల్ల అవి అంతరించిపోయాయి. సరిగా కొన్ని వందల సంవత్సరాల క్రితం ఇజ్రాయిల్ దేశంలో చివరి వైల్డ్ నైల్ క్రొకోడైల్ కనిపించినట్టు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. 2012లో క్రొకోడైల్స్ ను వాణిజ్యంగా వినియోగించకూడదని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే ఇప్పుడు శత్రు దేశాలు మరింత పెరిగిపోవడంతో.. ఉగ్రవాదులు దాడులు చేసేందుకు ముందుకు వస్తున్న నేపథ్యంలో వారి ఆగడాలకు చెక్ పెట్టేందుకు.. ఉన్న ఉగ్రవాద ఖైదీలు బయటికి వెళ్లకుండా ఉండేందుకు జైళ్ళ చుట్టూ క్రొకోడైల్ ఫార్మింగ్ ప్లాన్ ను ఇజ్రాయిల్ సిద్ధం చేసింది. ఈ క్రమంలో ఇజ్రాయిల్ పర్యావరణ శాఖ మంత్రి జూలైలో క్రొకోడైల్స్ పై ఉన్న రక్షిత ప్రాణి హోదాను రద్దు చేశారు. వాటిని పెంచుకోదగిన వన్యప్రాణి అనే కేటగిరీలోకి చేర్చారు. ఈ సవరణ వల్ల క్రొకోడైల్స్ కంట్రోల్ అనేది కేవలం అటవీశాఖ అధికారులకే కాకుండా.. జైళ్ళ శాఖ అధికారుల చేతుల్లో కూడా చేరిపోయింది.

**కందకాలు తవ్వుతున్నారు**

ఈ నిర్ణయం తీసుకున్న తర్వాత పాలస్తీనా ఖైదీలు ఎక్కువగా ఉండే నెగెవు ఎడారి ప్రాంతంలో కేట్జీ యోట్ జైలు చుట్టూ కందకాలు తవ్వుతున్నారు. దీనికోసం ప్రభుత్వం ఏకంగా ఏడు మిలియన్ డాలర్లు ఖర్చు చేస్తూ ఉండటం విశేషం. ఈ క్రమంలో ఈ విధానం మీద జెరూసలేం డిస్ట్రిక్ట్ కోర్ట్.. జంతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాజెక్టు మీద తాత్కాలికంగా స్టే విధించింది. దీనిపై లెట్ ది యానిమల్స్ లీవ్ అనే సంస్థ కోర్టులో పిటిషన్ వేసింది. కోర్టు స్టే విధించినప్పటికీ ఇజ్రాయిల్ మంత్రులు ఏమాత్రం తగ్గలేదు. మా దేశం మీద దాడి చేస్తే.. క్రొకోడైల్స్ చేతిలో చస్తారని హెచ్చరికలు జారీ చేయడం విశేషం.

**ఇజ్రాయిల్ సెక్యూరిటీకి మాత్రమే పరిమితం కాలేదు**

మరోవైపు ఈ క్రొకోడైల్స్ వ్యవహారం కేవలం ఇజ్రాయిల్ సెక్యూరిటీకి మాత్రమే పరిమితం కాలేదు. ఈ దేశంలో ఉన్న విస్తృతమైన భూ నిర్వహణ.. ఇతర విధానాల మీద పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. కొన్ని సంవత్సరాలుగా ఇజ్రాయిల్ ల్యాండ్ అథారిటీ కేకేఎల్, జే ఎన్ ఎఫ్ వంటి సంస్థలు విస్తృతంగా మొక్కలు నాటుతున్నాయి. ఎడారి ప్రాంతంలో మొక్కలు నాటుతూ దాదాపు 13 శాతం భూభాగాన్ని పచ్చగా మార్చేశాయి. ఇది ఇలా ఉంటే పాలస్తీనా పరిశోధకులు మాత్రం సరికొత్త చర్చను తెరమీద తీసుకొస్తున్నారు. వెస్ట్ బ్యాంక్ లాంటి నగరంలో పర్యావరణ పరిరక్షణ పేరుతో పశువులను మేత మేయకుండా చేస్తున్నారని.. ఆంక్షలు విధిస్తున్నారని ఆరోపించారు. మరోవైపు ఈ రెండు దేశాల మధ్య జాటర్ మూలికల సేకరణ పై నిషేధం కొనసాగుతోంది. ఇప్పుడు క్రొకోడైల్స్ వ్యవహారం సరికొత్తగా జత చేరింది. దీంతో ఈ రెండు దేశాల మధ్య వివాదం మరింత ఆసక్తికరంగా మారింది. ఇజ్రాయిల్ సంగతి ఎలా ఉన్నప్పటికీ.. మన దేశంలో కూడా ఇటువంటి ఆలోచన చేయాలని.. ఉగ్రవాదులకు కంటిమీద కునుకు లేకుండా చేయాలని నరేంద్ర మోడీకి నెటిజన్లు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రూ.2 వేల వరకు యూపీఐ చెల్లింపులపై బ్యాంక్ ఛార్జీలు ఉండవు

**ముద్ర, న్యూఢిల్లీ:** యూపీఐ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక స్పష్టత ఇచ్చింది. రూ.2 వేల వరకు జరిగే యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ లావాదేవీలపై బ్యాంకులు ఎలాంటి ఛార్జీలు విధించకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే రూ.2వేల వరకు రూపే డెబిట్ కార్డుల ద్వారా జరిగే చెల్లింపులపైనా బ్యాంకులు ఛార్జీలు వసూలు చేయడానికి వీలు లేదని పేర్కొంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజాగా జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో ఈ విషయాన్ని స్పష్టం చేసింది. చెల్లింపు చేసే వ్యక్తితో పాటు చెల్లింపు స్వీకరించే వ్యక్తిపై కూడా ఇలాంటి ఛార్జీలు విధించకూడదని స్పష్టం చేసింది.ఈ లావాదేవీలను "ఎలక్ట్రానిక్ మోడ్ ఆఫ్ పేమెంట్"గా వర్గీకరించింది.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
శనివారం 19.09.2026
www.mudranews.in | @mudranews



### గణపతి నవరాత్రుల వేళ..

నవరాత్రుల ముగింపులో గణపతి నిమజ్జనం ఘనంగా నిర్వహిస్తారు. ప్రత్యేక ఊరేగింపులతో వినాయకుడిని నిమజ్జన ప్రదేశానికి తీసుకెళ్లి పూజలు, హారతులు అనంతరం నిమజ్జనం చేస్తారు. భక్తులు "గణపతి బప్పా మోరియా.. వచ్చే ఏడాది మళ్లీ రావయ్యా" అంటూ వీడ్కోలు పలుకుతారు.



## తండ్రి మందలించాడని కుమారుడి బలవన్మరణం

**ముద్ర, సైదాపూర్** : తండ్రి మందలించాడని కుమారుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆకునూరు గ్రామానికి చెందిన బొజ్జ హర్షవర్ధన్ (17) ఇటీవల సక్రమంగా కళాశాలకు వెళ్లడం లేదని తండ్రి ఉప్పలయ్య మందలించాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన అతను శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి ఉప్పలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై స్వాతి తెలిపారు.

## ఎలక్ట్రిక్ బస్సులో పొగలు.. అప్రమత్తతో తప్పిన ప్రమాదం



**ముద్ర, కరీంనగర్** : విద్యుత్ బస్సుల బ్యాటరీల్లో మంటలు చెలరేగడం, పొగలు రావడం అధికారులు, ప్రయాణికులను ఆందోళనకు గురిచేస్తోంది. శుక్రవారం ఉదయం కరీంనగర్–2 డిపోలో ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సు బ్యాటరీలో పొగలు రావడంతో సిబ్బంది అప్రమత్తమయ్యారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్ బస్సు శుక్రవారం ఉదయం జేబీఎస్ 5.45 గంటలకు కరీంనగర్–2 డిపోకు చేరుకుంది. 6 నుంచి 8 గంటల వరకు ఛార్జింగ్ పెట్టారు. తర్వాత ఛార్జింగ్ పాయింట్ నుంచి బస్సును తీయడానికి వెళ్లిన సిబ్బంది బ్యాటరీలోంచి పొగలు రావడాన్ని గమనించారు. దీంతో అప్రమత్తమైన సిబ్బంది పొగలు వస్తున్న బస్సును ముందుకు నెట్టడంతో పాటు అక్కడే ఉన్న ఇతర బస్సులను దూరంగా తరలించారు. అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. మంటలు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నట్లు డిపో మేనేజర్ రవీంద్రనాథ్ న్యూస్‌టుడేకు తెలిపారు. సిబ్బంది గమనించక పోయినా, ఏ మాత్రం ఆ జాగ్రత్తగా ఉన్నా పెద్ద ప్రమాదం సంభవించేదన్నారు.

## లక్ష్యాలకు తగినట్లుగానే ఉద్యోగాలు సాధించాలి



**ముద్ర, శంకరపట్నం** : తాము ఎంచుకున్న ఉన్నత లక్ష్యాలకు తగినట్లుగానే ఉద్యోగాలు సాధించి, అదే స్థాయిలో సేవలు అందించాలని కరీంనగర్ సీపీ గౌస్ ఆలం అన్నారు. శంకరపట్నం మండలం మెట్‌పల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'పోలీసులు మీకోసం.. విద్యార్థులు – తల్లిదండ్రులకు భవిష్యత్ ప్రణాళిక'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన సీపీ మాట్లాడుతూ విద్యార్థి స్థాయిలోనే ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల దృష్టి సారించాలన్నారు. విద్యార్థి దశలో సన్మార్గంలో నడిచేలా తల్లిదండ్రుల పాత్ర కీలకమన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్క నాటి నీరు పోశారు. విద్యార్థులకు గోల్ కార్డులు అందించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులకు హెల్మెట్లు, దుస్తులు అందజేశారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలోని గణేష్ మండపంలో పోలీస్ సిబ్బందితో కలిసి సీపీ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో హుజూరాబాద్ ఏసీపీ మాధవి, సర్పంచ్ కుమార్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు..

**- గజేంద్ర మోక్ష అలంకారంలో శ్రీమలయప్పస్వామి**



**ముద్ర, తిరుమల:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు సర్వభూపాల వాహనంపై గజేంద్ర మోక్ష అలంకారంలో భక్తులకు అభయమిచ్చారు. మాడ వీధుల్లో వైభవంగా సాగిన ఈ వాహనసేవలో వివిధ రాష్ట్రాల కళాబృందాలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు గజేంద్ర మోక్ష అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీమలయప్పస్వామివారిని కనులారా దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.

**సర్వభూపాల వాహనం.. యశోప్రాప్తికి ప్రతీక**

సర్వభూపాల అంటే అందరు రాజులు అని అర్థం. ఇందులో అష్టదిక్పాలకులు కూడా ఉంటారు. అష్టదిక్పాలకులంతా శ్రీమహావిష్ణువును తమ భుజస్కందాలపై, హృదయంలో కొలువుంచి సేవిస్తారనే భావనకు సర్వభూపాల వాహనం ప్రతీకగా నిలుస్తుంది. శ్రీమలయప్పస్వామివారి అనుగ్రహంతో రాజ్యపాలన సుభిక్షంగా సాగి, ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ వాహనసేవ చాటిచెబుతుంది. ఈ వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, పలువురు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు శుభవార్త..

**- టీజీపీఎస్సీ నుంచి మరో ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల..**




**ముద్ర, హైదరాబాద్** : నిరుద్యోగులకు శుభవార్త. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TGPSC) జలమండలి (హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు)లో మేనేజర్ (ఇంజనీరింగ్) పోస్టుల భర్తీకి అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. మల్టీ జోన్–2 పరిధిలోని ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 130 ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత బ్రాంచ్‌లో ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. ఇందులో 80 శాతం పోస్టులు సివిల్ ఇంజనీరింగ్, 15 శాతం పోస్టులు ఎలక్ట్రికల్ లేదా మెకానికల్ ఇంజనీరింగ్, 5 శాతం పోస్టులు సీఎస్ఈ/ఐటీ/ఈసీఈ ఇంజనీరింగ్ అభ్యర్థులకు కేటాయించబడ్డాయి.

దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయస్సు జూలై 1, 2026 నాటికి 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి. నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు గరిష్ఠ వయస్సులో 5 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల వరకు వయస్సు సడలింపు ఉంటుంది. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 54,220 నుండి రూ. 1,33,630 వరకు వేతనం లభిస్తుంది.దరఖాస్తు ప్రక్రియ సెప్టెంబర్ 23, 2026 నుంచి ప్రారంభమై, అక్టోబర్ 17, 2026 సాయంత్రం 5:00 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి తుది గడువుగా ఉంది. అభ్యర్థులు TGPSC అధికారిక వెబ్‌సైట్ ద్వారా ముందుగా వన్ టైమ్ రిజిస్ట్రేషన్ (OTR) చేసుకొని, ఆన్‌లైన్ దరఖాస్తును పూర్తి చేయాలి.

ఓసీ , బీసీ అభ్యర్థులకు దరఖాస్తు ప్రాసెసింగ్ ఫీజు రూ. 1000 ఉండగా.. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ. 500గా నిర్ణయించారు. అలాగే నిరుద్యోగులందరికీ పరీక్ష ఫీజు నుంచి మినహాయింపు ఇచ్చారు. కానీ ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం పరీక్ష ఫీజు చెల్లించాలి.

రాత పరీక్ష (ఆబ్జెక్టివ్ టైప్) కంప్యూటర్ ఆధారిత రిక్రూట్మెంట్ టెస్ట్ (CBRT) లేదా ఓఎంఆర్ (OMR) విధానంలో డిసెంబర్ 2026లో నిర్వహించనున్నారు. ఈ పరీక్షలో పేపర్–1 కింద జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ (150 మార్కులు).. పేపర్–2 కింద సంబంధిత ఇంజనీరింగ్ సబ్జెక్ట్ (300 మార్కులు) ఉంటాయి. ఈ రాత పరీక్షలో సాధించిన మార్కులు, స్థానికత నిబంధనల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. అర్హులైన అభ్యర్థులు చివరి తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని నోటిఫికేషన్లో పేర్కొన్నారు.

## దానం నాగేందర్ సుప్రీంకోర్టుకు వెళ్లకుండా రాజీనామా చేయాలి

**- ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**



**ముద్ర, హైదరాబాద్:** హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సుప్రీంకోర్టుకు వెళ్లకుండా రాజీనామా చేయాలని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. దీనిపై సుప్రీం కోర్టులో రేపు కేవియట్ పిటిషన్ వేస్తామని తెలిపారు. "దానం నాగేందర్‌పై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం భాజపా పోరాడుతుంది. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకునే వారికి కోర్టు తీర్పు చెంపపెట్టు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ బుద్ధి తెచ్చుకోవాలి. మిగిలిన వాళ్లతో రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్లాలి" అని డిమాండ్ చేశారు.

## ప్రాణహిత-చేవెళ్లపై బీజేపీ సమాధానం చెప్పాలి

**ప్రాజెక్టుపై ప్రభుత్వ నిబద్ధతను స్పష్టం చేసిన భట్టి**

**బీజేపీ వైఖరిని స్పష్టంగా చెప్పాలని డిమాండ్**

**కేంద్రం, మహారాష్ట్ర నుంచి అనుమతులు తేవాలని సూచన**

**భూమి ఆకాశాలు ఒకటైనా ప్రాజెక్టు కడతామన్న భట్టి**




**ముద్ర, హైదరాబాద్** : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో నిర్మించడానికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, అసలు ఈ ప్రాజెక్టును కడదామా? వద్దా? అనే దానిపై బీజేపీ సభ్యులు తమ స్పష్టమైన వైఖరిని చెప్పాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. శాసనసభలో ఎల్లీ నో ప్రభావం తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యల గురించి జరుగుతున్న చర్చలో భాగంగా బీజేపీ సభ్యులు ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు గురించి అంశం లేవనెత్తడంతో ఆయన జోక్యం చేసుకుని మాట్లాడారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణ ప్రాంతానికి గ్రావిటీ ద్వారా నీళ్లందించాలనే ఆలోచనతో తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టిన విషయాన్ని భట్టి గుర్తుచేశారు. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తిగా పక్కనబెట్టి, కాళేశ్వరం వద్ద ప్రాజెక్టు కట్టి లక్ష కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృథా చేసిందని విమర్శించారు. తెలంగాణకు ప్రాణప్రదమైన ఈ ప్రాజెక్ట్ విషయంలో అటు బీఆర్ఎస్, ఇటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరించాయని మండిపడ్డారు.

**అనుమతుల కోసం కేంద్రాన్ని, మహారాష్ట్రను ఒప్పించండి**

బీజేపీ నాయకులు తమ ప్రాభవాన్ని ఉపయోగించి కేంద్ర ప్రభుత్వాన్ని, కేంద్ర జలశక్తి శాఖను, పొరుగున ఉన్న మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి అవసరమైన అనుమతులు తీసకురావాలని కోరారు. సభ్యుడు హరీష్ రావు ఇచ్చిన సలహాను తాము సానుకూలంగా స్వీకరించి ప్రాజెక్ట్ కడతామని చెప్పామని, బీజేపీ సభ్యులు కూడా రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కేంద్రంతో మాట్లాడి అనుమతులు తెస్తామని అంటారని ఆశించామని భట్టి చెప్పారు. అయితే మైక్ ఇవ్వగానే ప్రధాన విషయాన్ని వదిలేసి వేరే అంశాల్లోకి వెళ్లిపోయారని ఆక్షేపించారు. "ఇప్పుడు మన ముందున్న ప్రధాన ప్రశ్న... తుమ్మిడిహట్టి దగ్గర ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు కడదామా? వద్దా? బీజేపీ సహకరిస్తుందా? లేదా? స్పష్టంగా చెప్పాలి. మీరు సహకరించినా, సహకరించకపోయినా మా ప్రభుత్వం మాత్రం భూమి ఆకాశాలు ఒకటైనా ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును నిర్మించే తీరుతుంది" అని భట్టి విక్రమార్క సభలో స్పష్టం చేశారు.

# అసైన్డ్ భూములు లాక్కోం..

**- పట్టాదారులకు ఇబ్బంది ఉండదన్న మంత్రి పొంగులేటి**



**ముద్ర, హైదరాబాద్** : అసైన్డ్ భూముల పట్టాలు ఉన్నవారిని ఎలాంటి ఇబ్బంది పెట్టబోమని, అలాగే ప్రభుత్వం ఇచ్చిన పట్టాలు ఉన్నవారి నుంచి భూములను లాక్కునే ప్రసక్తి లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అధికారులు తప్పులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేస్తూ, దీనిపై ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. తాజాగా శుక్రవారం మంత్రి చీట్‌చాట్‌లో కీలక విషయాలను ప్రస్తావించారు. ప్రస్తుతం భూముల ఓవర్ ల్యాపింగ్‌ను వెలికితీసే పనిలోనే ఉన్నామని, ఒక వ్యక్తి తాను నివసిస్తున్న ల్యాండ్ ఎంత, డాక్యుమెంట్లలో ఉన్న భూమి ఎంత, అసలు ఫిజికల్ పొజిషన్ ఎంత అనేది తేలాల్సి ఉందన్నారు. ఇక, బీఆర్ఎస్ నాయకులపై విమర్శలు గుప్పించారు. కేసీఆర్‌కు కేటీఆర్ చిన్నప్పుడే రెండు ఎకరాల్లో ఇల్లు ఉండేదని చెబుతున్నారని, మరి కేసీఆర్ ఎంపీగా పోటీ చేసినప్పుడు తన అఫిడవిట్‌లో ఆ వివరాలు ఎందుకు పెట్టలేదని పొంగులేటి ప్రశ్నించారు. మొదట గత ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూముల లెక్క తేల్చి, ఆ తర్వాతే పక్కన ఉన్న భూముల యజమానులకు నోటీసులు ఇస్తామన్నారు. ప్రతిపక్షాలు రైతులను అనవసరంగా రెచ్చగొడుతున్నాయని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. అసైన్డ్ ల్యాండ్ ఉండాల్సినంత అక్కడ లేదని, అది కేసీఆర్ కబ్జాలోనే ఉందనే సమాచారం రావడంతోనే ప్రస్తుతం సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలో ఈటెల రాజేందర్ ఎపిసోడ్ లాగే ఇప్పుడు కేసీఆర్ ఫామ్ హౌస్ విషయంలో కూడా జరిగిందనే అనుమానంతోనే విచారణతో పాటు సర్వే కూడా చేపడుతున్నామని స్పష్టం చేశారు. చట్ట ప్రకారం దళితుల ఆత్మాభిమానాన్ని గౌరవిస్తూనే, చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

గత పాలకులు అధికార దుర్వినియోగం చేసి ప్రజల సొమ్మును కొల్లగొట్టారని, బినామీల పేరుతో వేల ఎకరాలు వారికి ఎలా వచ్చాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నిలదీశారు. వట్టి నాగుల పల్లె భూమి తనది కాదని, అది కేవలం డెవలప్‌మెంట్ కోసమే చేస్తున్నారని స్పష్టం చేశారు. అలాగే హరీష్ రావుకు ఫార్మ్ హౌస్ ఉందని ఆయనే అఫిడవిట్‌లో పెట్టారని, అందులో చూపించిన 13 ఎకరాలు ఎక్కడివి, ఎవరివి అని ప్రశ్నిస్తూ హరీష్ రావు అసలు సంబంధం లేకుండా మాట్లాడుతున్నారన్నారు. హరీష్ రావు తెలివిగా భూములను 'అన్ డివైడెడ్ ట్రస్ట్' అని పెట్టి తీసుకున్నారని, కానీ రంగనాయక సాగర్ భూమిని మాత్రం తన పేరు మీద పెట్టుకున్నారని బయటపెట్టారు. ముఖ్యమంత్రి గానీ, తాను గానీ ఏది మాట్లాడినా బేస్‌లెస్ (ఆధారాలు లేకుండా) మాట్లాడమని, అన్నింటికీ స్పష్టమైన డాక్యుమెంట్లు ఉన్నాయని తేల్చిచెప్పారు. తప్పు ఎవరు చేసినా తప్పేనని, చివరికి తాను తప్పు చేసినా తప్పేనని వ్యాఖ్యానించారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెస్టివల్‌కు అల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక

**ముద్ర, కరీంనగర్:** అల్ఫోర్స్ ఇ–టెక్నో స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి సౌత్ సైన్స్ డ్రామా పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కొత్తపల్లిలోని పాఠశాలలో ప్రత్యేక అభినందన సభ నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైన్స్ జీవితంలో అంతర్భాగమని, ఆధునిక జీవన విధానాన్ని ప్రభావితం చేసే శక్తి దానికి ఉందని అన్నారు. ప్రయోగాత్మక విద్య ద్వారా విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం, విశ్లేషణాత్మక ఆలోచన, సృజనాత్మకత పెంపొందుతాయని తెలిపారు.విద్యార్థులు వైజ్ఞానిక శాస్త్రంపై పట్టు సాధించడంతో పాటు వివిధ పోటీ పరీక్షల్లోనూ పాల్గొనాలని సూచించారు. రోబోటిక్స్‌కు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీతో సన్నిహిత సంబంధం ఉందని, సైన్స్‌లోని అంశాలను విశ్లేషణాత్మకంగా నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఇటీవల కరీంనగర్‌లోని సైన్స్ టాలెంట్ మ్యూజియంలో నిర్వహించిన జిల్లా స్థాయి సౌత్ సైన్స్ డ్రామా పోటీల్లో అల్ఫోర్స్ ఇ–టెక్నో స్కూల్ ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. త్వరలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. అనంతరం విజేతలకు పుష్పగుచ్ఛాలు అందించి, రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 19.09.2026
www.mudranews.in | @mudranews



## గణపతి నవరాత్రుల్లో అన్నదానం

వినాయక నవరాత్రుల్లో పలు మండపాల వద్ద అన్నదాన కార్య క్రమాలను నిర్వహిస్తారు. భక్తులు, స్థానికులకు ఉచితంగా భోజనం అందిస్తారు. సేవా భావంతో నిర్వహించే ఈ కార్య క్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుంది.



## ఘనంగా పోషణ మాసోత్సవం



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** భువనగిరి పట్టణంలోని తారకరామ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి ఐసీడీఎస్ ఏసీ–డీపీవో యామిని మాట్లాడుతూ శిశువు ఎదుగుదలలో తొలి 1000 రోజులు అత్యంత కీలకమని తెలిపారు. తక్కువ ఖర్చుతో లభించే స్థానిక పౌష్టికాహారాన్ని నిత్యం తీసుకోవడం ద్వారా రక్తహీనత, పోషకాహార లోపాలను అధిగమించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ పద్మ, మహిళా సాధికారత బృందం ప్రతినిధులు నిఖిత, భార్గవి, అంగన్‌వాడీ కార్యకర్తలు భాగ్య, రుక్మిణి, శ్రీలత పాల్గొన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పంటల సాగుపై రైతులకు సూచనలు




**ముద్ర, మోత్కూర్:** వరి,పత్తి పంటల క్షేత్ర పరిశీలన మోత్కూరు క్లస్టర్ పరిధిలోని అనాజిపురం గ్రామంలో పంటల క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా టి ఆర్ వి కె భువనగిరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డి శ్రీలత, కెవికె కంపసాగర్ శాస్త్రవేత్తలు రాములమ్మ, స్వాతి క్షేత్రాలను సందర్శించి పంటల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా మండలంలో సాగు చేస్తున్న ప్రధాన పంటలైన వరి, పత్తి, కంది, ఆముదం పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పంటల పెరుగుదల, పురుగు తెగుళ్ల పరిస్థితిని రైతులతో చర్చించారు. పంటలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, పురుగు తెగుళ్ల ఉధృతి ఆర్థిక నష్ట పరిమితిని దాటినప్పుడు మాత్రమే అవసరమైన సస్యరక్షణ చర్యలను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని రైతులకు సూచించారు.పత్తి పంటలో తామర పురుగు ఉధృతి ఉన్న ప్రాంతాల్లో పంట పరిస్థితిని బట్టి తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.రైతులు శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ, పంటల్లో కనిపించే సమస్యలను వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఆర్ సింహ ప్రసాద్, జి సోమప్ప రైతులు బోరెడ్డి రోషిరెడ్డి, ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అభినందనలు



**ముద్ర, మోత్కూర్ :** టీఆర్ఎస్ఎంఏ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన గొట్టిపర్తి భాస్కర్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎస్ డి సయ్యద్, కోశాధికారిగా ఎన్నికైన సెయింట్ ఆన్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పసల మరియన్న లకు హృదయపూర్వక వివిధ పాఠశాలల యజమానులు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల యజమానులు మాట్లాడుతూమీ నాయకత్వంలో ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి, విద్యా వ్యవస్థ అభివృద్ధికి యాజమాన్యాలు, ఉపాధ్యాయుల సంక్షేమానికి కొత్త ఊపు వస్తుందని ఆశిస్తున్నామని మీ పదవీ కాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ పూర్తి మద్దతు తెలిపారు.

# కరెంటు కోతలు ఎత్తివేయాలి

### ఎస్ఈ కార్యాలయం వద్ద రైతు సంఘం ధర్నా




**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** కరెంటు కోతలను ఎత్తి వేయాలని తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ కరెంటు కోతలను ఎత్తివేసి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని, ప్రభుత్వం ప్రకటించిన విద్యుత్ సరఫరా సమయం పూర్తిస్థాయిలో రైతులకు అందక పోవడంతో పంటలకు సరైన నీరు అందించలేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో లోవోల్టేజి సమస్య తీవ్రంగా ఉండటంతో వ్యవసాయ బోర్ల మోటర్లు సక్రమంగా పని చేయకపోవడంతో తరచుగా కాలిపోతున్నాయని దీనితో రైతులు వేలాది రూపాయలు ఖర్చు చేసి మోటార్లకు మరమ్మత్తులు చేయించుకోవాల్సి వస్తుందన్నారు. నిరంతరంగా 18 గంటలు విద్యుత్ సరఫరా చేస్తామన్న ప్రభుత్వం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ పంటలు ఎండిపోతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ రైతులకు అవసరమైన విద్యుత్ సరఫరా అందేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. అనంతరం టి జి పి డి సి ఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కందాల సురేష్ కు రైతుల సమస్యలతో వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటి సభ్యులు ర్యాకల శ్రీశైలం, బందెల ఎల్లయ్య, పొట్ట శ్రీనివాస్, దేశెట్టి సత్యనారాయణ. డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వనం రాజు, రైతు సంఘం నాయకులు వల్దాసు అంజయ్య, మచ్చ భాస్కర్, సప్పిడి లక్ష్మారెడ్డి, ప్రభాకర్, గాదె వెంకటేష్, కొత్త లక్ష్మయ్య, దేశెట్టి హరి ప్రసాద్ పాల్గొన్నారు.

## డిజిటల్ క్రాప్ సర్వే, క్రాప్ బుకింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

### ఇంచార్జి జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** జిల్లాలో డిజిటల్ క్రాప్ సర్వే, క్రాప్ బుకింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా, పారదర్శకంగా నిర్వహించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ క్రాప్ సర్వే, క్రాప్ బుకింగ్‌పై సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకట రమణ రెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు , మండల వ్యవసాయ అధికారులు , వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో ఇంచార్జి కలెక్టర్ మాట్లడుతూ జిల్లా లో జరుగుతున్న డిజిటల్ క్రాప్ సర్వే, క్రాప్ బుకింగ్ ప్రక్రియ పై సమీక్షించారు. క్షేత్రస్థాయిలో వాస్తవంగా సాగులో ఉన్న పంటల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా పంటల సాగు విస్తీర్ణం, పంటల సరళి, సాగు చేయని భూములు తదితర వివరాలపై నమ్మకమైన సమాచారం అందుతుందని అధికారులు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో పంటల సాగులో ఏర్పడే మార్పులను క్షేత్రస్థాయిలో గుర్తించి, రైతులకు పంటల వైవిధ్యీకరణపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. వర్షపాతం, నీటి లభ్యతను బట్టి ప్రత్యామ్నాయ పంటలు, తక్కువ నీటితో సాగు చేయగల పంటలను రైతులు ఎంచుకునేలా ప్రోత్సహించాలన్నారు. పంటల వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నాణ్యమైన, పారదర్శకమైన పంట నమోదు చేపట్టి, ప్రభుత్వ పథకాల రూపకల్పనతో పాటు రైతులకు అవసరమైన వ్యవసాయ సేవలను సమర్థవంతంగా అందించేందుకు అవసరమైన సమాచారాన్ని సేకరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మూసీ నదిని కాలుష్య రహితంగా మార్చాలి



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** మూసి నది కాలుష్యం, పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యంపై భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో శుక్రవారం ప్రస్తావించారు. మూసి నది ప్రక్షాళన పనులను ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిందని, మూసి నదిని కాలుష్య రహితంగా మార్చేందుకు తీసుకుంటున్న చర్యలతో పాటు పరిశ్రమల నుంచి వెలువడుతున్న వ్యర్థాలు, కాలుష్యంపై ఎమ్మెల్యే గారు సభ దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని పరిశ్రమలు గ్రామాల సమీపంలో ఉండటంతో వాటి నుంచి వెలువడుతున్న కాలుష్యం, ఇతర కారణాల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొన్ని సందర్భాల్లో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. గ్రామాల సమీపంలోని పరిశ్రమలపై తగిన పర్యవేక్షణ చేపట్టి, ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే ప్రస్తావించిన అంశంపై సంబంధిత మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కేసీఆర్ కుటుంబం భూకబ్జాలకు పాల్పడింది



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 18 :** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కుటుంబం వేల ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించిందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ ఆరోపించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2004లో ఎంపీగా పోటీ చేసినప్పుడు వ్యవసాయ భూమి లేదని పేర్కొన్న కేసీఆర్‌కు, ఇప్పుడు వందల ఎకరాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కేటీఆర్, హరీష్ రావు, కవిత, సంతోష్‌లతో కలిసి ప్రభుత్వ భూములను కొల్లగొట్టారని దుయ్యబట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా భూ ఆక్రమణదారుల లెక్కలు తేలుస్తారని, 22A జాబితాలో నిలిచిపోయిన భూ సమస్యలకు త్వరలోనే పరిష్కారంఔ చూపుతారని స్పష్టం చేశారు. అనంతరం కాంగ్రెస్ నగర అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతల అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు, చోటా బాబా తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు





**ముద్ర, తుర్కపల్లి:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా శ్రీ రుద్ర సేన యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని వద్ద ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, కుటుంబ సమేతంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సర్పంచ్ సోమల వెంకటేష్ హాజరై మాట్లాడారు. పురోహితుడు రమాకాంత్ శర్మ, బండారి శ్రీను, రొయ్యల మధు, పాముల బాలకృష్ణ గౌడ్, పాముల రాజు గౌడ్ ,బోయిని శశి కుమార్, ఆకుల బాలరాజు, బండ్ర సాయి కృష్ణ, బండ్ర ప్రశాంత్, ఎడపల్లి ప్రశాంత్, ఎడపల్లి రాజు, నాగపురి సాయిరాం పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం



**ముద్ర, మోత్కూర్:** కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం పాల క వ ర్గానికి శుక్రవారం ఎన్నికల అధికారి, జిల్లా కో–ఆపరేటివ్ సీనియర్ ఇన్స్పెక్టర్ విజయ కృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులుగా మోత్కూరు పట్టణానికి చెందిన మొరిగాల సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బైరు బిక్షం గౌడ్, ఉపాధ్యక్షులుగా కొండాపురంకు చెందిన బీసు రవి గౌడ్ఎ న్నికయ్యారని తెలిపారు. అధ్యక్షుడు సురేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుక వస్తే పరిష్కరిస్తారన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు బంధారపు యాదగిరి, బీసు సత్తయ్య, బోడిగె శ్రీహరి,సూదగాని కిష్టయ్య ,బుషి గంపల పుష్ప,మొరిగాల నర్సమ్మ ,గౌడ కుల పెద్దలు పాల్గొన్నారు.

## మరమ్మతు పనులు ప్రారంభం



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** పట్టణంలోని 22వ వార్డులోని ఇందిరానగర్ కమ్యూనిటీ హాలులో రూ.2 లక్షల తో చేపట్టిన నూతన వాటర్ ట్యాంక్, కమ్యూనిటీ హాలు రిపేర్ల పనులను మునిసిపల్ చైర్ పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ఈ పనులతో 22వ వార్డు నీటి సమస్య రహిత వార్డుగా మారబోతుందని అన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జాలిగం విగ్నేష్, పిసిసి డెలిగేట్ రవి కుమార్, నాయకులు చల్ల కిషోర్, బుషపక మనీష్, ఇటుకల దేవేందర్, రాకేష్, ఉమా మహేష్, చక్రపాణి, యాదగిరి, ప్రమోద్, శ్రీధర్, శివతేజ, వరుణ్, క్రాంతి, సాదిక్ వార్డు మహిళలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 18 :** హెచ్ఐవి, ఎయిడ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎస్ఆర్&బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ర్యాలీ పాత బస్టాండ్ వరకు సాగగా, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్లకార్డులతో ప్రజలకు అవగాహన కల్పించారు. హెచ్ఐవి నివారణకు ముందస్తు జాగ్రత్తలు, బాధ్యతాయుతమైన ఆరోగ్య అలవాట్లు అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. బాధితుల పట్ల వివక్ష చూపకుండా సామాజిక మద్దతు అందించాలని, యువతలో శాస్త్రీయ అవగాహన పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డా. రామారావు, ఇతర వైద్యాధికారులు, కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 18 :** జిల్లాలోని రైతాంగ, ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ నిబంధనలకు విరుద్ధంగా సాగుతోందని ఆరోపించారు. అధికార పార్టీ క్యాంప్ ఆఫీసుల ద్వారా రూపొందించిన అనధికారిక జాబితాలను రద్దు చేసి, సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి అర్హులైన పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.తల్లాడ మండలం సిరిపురం మేజర్ కాలువ ఆధునికీకరణ పనులు పెండింగ్‌లో ఉండటం వల్ల 11 వేల ఎకరాల ఆయకట్టు ఎండిపోయే ప్రమాదం ఉందని, తక్షణమే ఆ పనులు పూర్తి చేసి నీటిని విడుదల చేయాలని కోరారు. పెనుబల్లి మండలంలోని రాతోని, తాళ్లపెంట ఎత్తిపోతల పథకాల పరిధిలో దొంగతనానికి గురైన ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే ఏర్పాటు చేసి పంటలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. రఘునాథపాలెం మండలం జింకలతండా పరిధిలో ఈద్గా, ఖబరస్థాన్ భూమి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, సర్పంచులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## టింబర్ డిపోలను నగరం వెలుపలికి తరలించాలి



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 18 :** శ్రీనివాసనగర్ లోని నివాస ప్రాంతాల మధ్య ఉన్న టింబర్ డిపోలు, కట్టెల మండెలను వెంటనే నగరం వెలుపలికి తరలించాలని సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ డిమాండ్ చేశారు. ఈ విషయమై సిపిఎం బృందం కొత్తగూడెంలోని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధికారులను కలిసి వినతిపత్రం అందజేసింది. అనంతరం విక్రమ్ మాట్లాడుతూ, కలప కోత యంత్రాల శబ్దం, గాలిలో వ్యాపిస్తున్న దుమ్ము ధూళి వల్ల స్థానిక ప్రజలు తీవ్ర శ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రాంతంలో అనేక పాఠశాలలతో పాటు అయ్యప్ప స్వామి దేవాలయం ఉందని, వేల మంది విద్యార్థులు, భక్తులు ఈ కాలుష్యం వల్ల తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి టింబర్ డిపోలకు నగరం వెలుపల ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలని కోరారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాలరాజు, భుక్యా శ్రీనివాసరావు, బండారు రమేష్, యాకయ్య, వీరబాబు, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దలను వదిలేసి పేదలకు నోటీసులా?



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 18 :** నగరంలోని శ్రీనివాస్‌నగర్‌లో దశాబ్దాలుగా నివసిస్తున్న పేదల ఇళ్లకు తొలగింపు నోటీసులు ఇవ్వడం తీవ్ర అన్యాయమని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ విమర్శించారు. ఆయన స్థానిక నాయకులతో కలిసి శ్రీనివాస్‌నగర్‌లో పర్యటించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 50 ఏళ్లుగా నివాసముంటున్న పేదలకు గతంలో జీవో 58 కింద స్థలాలు క్రమబద్ధీకరణ అయ్యాయని, అలాంటి వారికి అధికారులు నోటీసులు ఇవ్వడాన్ని తప్పుపట్టారు. అధికార పార్టీ నాయకులు ఎన్నెస్పీ కాలువలు, రోటరీ నగర్‌లోని విలువైన ప్రభుత్వ స్థలాలను ఆక్రమించినా పట్టించుకోని యంత్రాంగం, పేదలపై మాత్రం ప్రతాపం చూపడం దారుణమన్నారు. పేదలకు ఇచ్చిన నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే త్రీటౌన్ ప్రాంతంలో ప్రజలకు కాలుష్యం కలిగిస్తున్న టింబర్ డిపోలను జనావాసాల నుంచి దూరంగా తరలించాలని, లేనిపక్షంలో నివాసితుల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి, మహమ్మద్ సలాం, మేకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 22-ఎ వివాదంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాటకాలు

### తెలుగుదేశం పార్టీ ధ్వజం



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 18 :** ప్రజలకు సంబంధించిన లక్షలాది ఎకరాల భూములను 22–ఎ జాబితాలో ఎందుకు చేర్చారో సమాధానం చెప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం డొంకతిరుగుడు రాజకీయాలు చేస్తోందని తెలుగుదేశం పార్టీ నాయకులు, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు విమర్శించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ కుటుంబ ఆస్తులపై చర్చలు లేవనెత్తుతూ ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పించుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మరోవైపు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించకుండా రేవంత్ రెడ్డి కుటుంబ ఆస్తులపై ఆరోపణలు చేస్తూ ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ కూడా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. గత, ప్రస్తుత ప్రభుత్వాల హయాంలో 22–ఎ జాబితాను అడ్డం పెట్టుకుని కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించారని, ఆ రహస్యాలు బయటకు రాకుండా ఉండేందుకే కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు పరస్పరం డమ్మీ పోరాటాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం ఒకరి భూముల వద్దకు మరొకరు వెళ్లడం, పొలిటికల్ డ్రామాలు ఆడడం కాకుండా, ఈ వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ కమిటీని ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. ప్రజలను వేధిస్తున్న ఈ విషయంలో బాధితుల పక్షాన నిలబడి పోరాడకుండా బీజేపీ పార్టీ చోద్యం చూస్తోందని వ్యాఖ్యానించారు. రైతుల భూముల సమస్యను పక్కదారి పట్టిస్తూ మూడు పార్టీలు చేస్తున్న డైవర్షన్ రాజకీయాన్ని మానుకోవాలని, నిషేధిత జాబితాలో అక్రమంగా చేర్చిన రైతుల భూములను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కొండబాల కరుణాకర్, సింగిల్ విండో చైర్మన్ గడిపూడి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కర్నాటి అశ్వని కుమార్, రాయల కోటేశ్వరరావు, కామినేని శ్రీనివాసరావు, పెమ్మసాని హరీష్, పరిటాల నాగార్జున, మల్లెంపాటి లహరిన్, వల్లోజి రాము తదితరులు పాల్గొన్నారు.

**గణపతి నవరాత్రులు :**



రోజువారీ ప్రత్యేక పూజలునవ రాత్రుల సందర్భంగా ప్రతిరోజూ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అభిషేకాలు, అర్చనలు, హారతులతో పాటు వివిధ రకాల నైవేద్యాలను సమర్పిస్తారు. ఉదయం, సాయంత్రం భక్తులు పెద్ద సంఖ్యలో మండపాలకు చేరుకుంటారు.

# మెదక్ టూరిజంపై స్పెషల్ ఫోకస్

**పర్యాటక శోభ ఉట్టిపడేలా తుది మెరుగులు**
**కలెక్టర్ ప్రతిమా సింగ్**




**ముద్ర ప్రతినిధి, మెదక్:** మెదక్ జిల్లా టూరిజంపై స్పెషల్ ఫోకస్ చేసి అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మందిరంలో జిల్లా టూరిజం రెండో విడత అభివృద్ధి కమిటీ సమావేశం కమిటీ సభ్యులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. హైదరాబాదు నుండి గూగుల్ మీట్ ద్వారా టూరిజం అధికారులు పాల్గొన్నారు. మొదటి విడత టూరిజం అభివృద్ధి కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న తుది నిర్ణయాలపై సమగ్రంగా స్టేట్ టూరిజం అధికారులకు కలెక్టర్ వివరించారు. కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ రాష్ట్ర పర్యాటక (టూరిజం) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శివాణి ప్రసాద్ సలహాలు సూచనలు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారం, సెంట్రల్ ఫండ్స్ మంజూరిలో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ప్రత్యేక శ్రద్ధతో మెదక్ టూరిజం అభివృద్ధిలో ముందుకు పోతున్నామన్నారు. ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు సలహాలు, సూచనలు తీసుకుంటూ మెదక్ పర్యాటక శోభ సంతరించుకునేలా ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లే అంశాలపై చర్చించారు. గుర్తించిన మెదక్ ప్రముఖ, ఉత్తమ పర్యాటక ప్రదేశాలు, పర్యాటకులు బస చేయడానికి హోమ్ స్టేలు ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. ప్రధాన పర్యాటక ప్రాంతాలతో పాటు మెట్ల బావి, వెల్దుర్తి తోరణం తుది మెరుగులు రూపుదిద్దుకునేలా చర్యలు తీసుకోవడం, టూరిస్ట్ గైడ్, సెక్యూరిటీ పర్సన్, హౌస్ కీపింగ్ వీరందరిని నియమించేలా చర్చించారు. మెదక్ పోర్ట్ నందు ప్రముఖ పర్యాటక ప్రాంతాలను సందర్శించడానికి టికెటింగ్ సిస్టం పర్యాటక దినోత్సవం రోజు ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. సోషల్ మీడియా యూజర్స్ మెదక్ పర్యాటక ప్రాంతాలను ప్రమోట్ చేసే విధంగా భాగస్వాములు కావాలని. చెప్పారు మెదక్ పోర్ట్ టూరిజం నిధుల కోసం ఉన్నత అధికారులను సంప్రదించాలన్నారు. ఈ గూగుల్ మీట్లో హైదరాబాదు నుండి డైరెక్టర్ ఆఫ్ టూరిజం రంజిత్ నాయక్, డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజీ హెరిటేజ్ అర్జున్ రావు, టూరిజం కార్పొరేషన్ రామకృష్ణ, టూరిజం కార్పొరేషన్ డిఈ శ్రీశైలం, దెక్కన్ టెరైన్ ప్రైవేట్ కన్సల్టెన్సీ మీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. టూరిజం అభివృద్ధి అధికారి,జెడ్పి సిఈఓ ఎల్లయ్య, డీఎఫ్ఓ జోజి, డిపిఆర్ఓ రామచంద్ర రాజు, డిఆర్ఓ శ్రీనివాస్ రావు, ఈడియం సందీప్, మున్సిపల్ కమిషనర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రక పత్రాల సేకరణ డిజిటలైజేషన్

**ముద్ర ప్రతినిధి, మెదక్:** భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జ్ఞాన్ భారత్ మిషన్లో భాగంగా మన జిల్లాలో ఉన్న ప్రాచీన హస్తప్రతులు, తాటిఆకు గ్రంథాలు, పురాతన పత్రాలను గుర్తించి, సంరక్షించేందుకు భారీ సర్వే ప్రారంభమైందని కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు అదనపు కలెక్టర్ నగేష్ ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పాటు ద్వారా ఈ సర్వేపై పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. మన దేశ అమూల్యమైన సాంస్కృతిక, చారిత్రక మరియు విజ్ఞాన సంపదను కాపాడుకుని, వాటిని భావితరాలకు అందించడమే ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. మిషన్ కింద జిల్లా వ్యాప్తంగా సర్వే నిర్వహించి, లభ్యమయ్యే హస్తప్రతులను అత్యాధునిక సాంకేతికతతో డిజిటలైజేషన్ చేసి నేషనల్ డిజిటల్ రిపాజిటరీలో భద్రపరుస్తారని చెప్పారు.జిల్లాలోని వివిధ దేవాలయాలు, మఠాలు, విద్యాసంస్థలు, లైబ్రరీలు, మ్యూజియంలు, పరిశోధకులు మరియు ప్రైవేట్ వ్యక్తుల వద్ద ఉన్న 75 సంవత్సరాలకు పైబడిన పురాతన హస్తప్రతుల వివరాలను అందించవచ్చు అన్నారు. హస్తప్రతులు కలిగిన వారు నేరుగా జ్ఞాన్ భారత్ మిషన్ అధికారిక పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా స్వయంగా వివరాలు నమోదు చేయవచ్చు. లేదా జిల్లా నోడల్ అధికారిని సంప్రదించవచ్చు అన్నారు. మరిన్ని వివరాల కోసం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నోడల్ అధికారి, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ –8309507937 నెంబర్ కు సంప్రదించవచ్చని కలెక్టర్ వివరించారు.

## హమారా ప్రసాద్ అరెస్ట్ పట్ల హర్షం



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 18 :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమానపరిచిన హమారా ప్రసాద్‌ను హైకోర్టు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుని అరెస్ట్ చేయడం పట్ల తెలంగాణ మాదిగ హక్కుల దండోరా హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా టిఎమ్‌హెచ్‌డి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో జడ్పీ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.హమారా ప్రసాద్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని హైదరాబాద్ డిజిపిని కలసి పోరాటం చేసిన ఖమ్మం జిల్లా వాసి, బిఎంపి పార్టీ జిల్లా అధ్యక్షుడు మట్టి ప్రసాద్‌ను డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. రాజ్యాంగ నిర్మాతను కించపరిచేలా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, తెలంగాణ గోర్ బంజార ఎంప్లాయిస్ స్టేట్ ప్రెసిడెంట్ భూక్యా శోభనాయక్, మాల దాసరి సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మార్కంపూడి శ్రీనివాస్, నాయకులు మునగలేటి వీరస్వామి, జంగం వెంకయ్య, కొండ వెంకన్న, రాయల నాగేశ్వరరావు, షేక్ అబ్దుల్ రహమాన్, పాలకుర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్సీ వెంటనే ప్రకటించాలి

**టీపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యాదగిరి డిమాండ్**




**ముద్ర ప్రతినిధి, మెదక్:** ప్రభుత్వం ఉద్యోగ జేఏసీతో కుదుర్చుకున్న ఒప్పందానికి అనుగుణంగా వెంటనే పీఆర్సీరిపోర్టును తెప్పించుకొని 51 శాతం ఫిట్మెంట్తో దసరాలోపు అమలు చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యాదగిరి డిమాండ్ చేశారు. ప్రభుత్వం నేడు,రేపు అంటూ కాలయాపన చేయడం తగదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాల కాలంలో ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు ఒక్క సమస్య కూడా పరిష్కరించబడలేదని ఆరోపించారు. విద్యా కమిషన్ చైర్మన్ రాజీనామా చేసి ప్రజల వద్దకు బస్సు యాత్ర చేయడం విద్యారంగంలో నెలకొన్న దుస్థితిని తెలియజేస్తుందన్నారు. ప్రధాన కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ... గత ఆరు నెలలుగా ఉద్యోగుల వేతనాల నుండి ఈహెచ్ఎస్ కొరకు కోత విధిస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో నగదు రహిత వైద్య విధానం అమలు జరగడంలేదని వెంటనే ప్రభుత్వం కార్పోరేట్ ఆసుపత్రులతో చర్చలు జరిపి పూర్తిస్థాయిలో నగదు రహిత వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కొండల్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు విఠల్ రెడ్డి, రాజయ్య, నసీరుద్దీన్, ప్రభాకర్, ఉమ మహేశ్, శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంగయ్య రాజేంద్ర ప్రసాద్, నజీరోధీన్, అల్వాల రమేష్, రజిత, జాఫర్, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ గణనాధునికి కలెక్టర్ ప్రత్యేక పూజలు



**ముద్ర ప్రతినిధి, మెదక్:** జిల్లా సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన విఘ్నేశ్వరుడికి కలెక్టర్ ప్రతిమాసింగ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా, భక్తి శ్రద్ధలతో సాగాలని ఆకాంక్షించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయ గణనాథుడి నిమజ్జనం సందర్భంగా అన్న ప్రసాద వితరణ చేయగా అదనపు కలెక్టర్ నగేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ విజయలక్ష్మి, ఎస్సీ వెల్ఫేర్ అధికారిని సింధు, కలెక్టరేట్ కార్యాలయ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## చిన్నారి స్టెల్లాకు సీఎం ప్రజావాణి అండ

**ప్రతి నెల రూ.10 వేల విలువైన మందులు అందేలా గద్వాల్ విజయలక్ష్మి ఏర్పాట్లు**




**ముద్ర, హైదరాబాద్:** తీవ్రమైన గుండె సంబంధిత సమస్యలతో పాటు శారీరక, మానసిక ఎదుగుదలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తొమ్మిదేళ్ల చిన్నారి స్టెల్లాకు సీఎం ప్రజావాణి అండగా నిలిచింది. చిన్నారి పరిస్థితిని తెలుసుకున్న సీఎం ప్రజావాణి రాష్ట్రస్థాయి ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా మండలి వైస్ చైర్‌పర్సన్ గద్వాల్ విజయలక్ష్మి, స్టెల్లాకు అవసరమైన మందులు నిరంతరం అందేలా చర్యలు తీసుకున్నారు.స్టెల్లా చికిత్సకు ప్రతి నెల సుమారు రూ.10 వేల విలువైన మందులు అవసరమవుతున్న నేపథ్యంలో, అవి నెలనెలా అందేలా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో స్టెల్లా తల్లి కవితకు మెడిసిన్ కిట్‌ను అందజేశారు.జూబ్లీహిల్స్ ప్రాంతంలో నివసిస్తున్న కవిత ఒంటరిగా తన కుమార్తెను చూసుకుంటున్నారు. వైద్య ఖర్చులు భారంగా మారడంతో ఇటీవల సీఎం ప్రజావాణిని ఆశ్రయించి తన పరిస్థితిని గద్వాల్ విజయలక్ష్మి దృష్టికి తీసుకువచ్చారు. వినతిపై వెంటనే స్పందించిన ఆమె.. చిన్నారికి అవసరమైన మందులు మధ్యలో ఆగకుండా అందేలా చర్యలు చేపట్టారు."ప్రజావాణికి వచ్చే ప్రతి వినతి వెనుక ఒక కుటుంబం, ఒక బాధ, ఒక ఆశ ఉంటుంది. ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో వెంటనే స్పందించడం మన బాధ్యత" అని గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు.సహాయం అందడంతో స్టెల్లా తల్లి కవిత ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి, గద్వాల్ విజయలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు.

## అలయ్ బలయ్ కి గవర్నర్‌కు ఆహ్వానం



**ముద్ర, హైదరాబాద్:** ప్రతి సంవత్సరం నిర్వహించే వార్షిక అలయ్ బలాయ్ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అలయ్ బలాయ్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో గవర్నర్ ను బండారు దత్తాత్రేయ కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. కమిటీ చైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మి, కమిటీ సభ్యులు శ్యాంసుందర్ గౌడ్, ప్రదీప్ కుమార్, డా. సత్యం యాదవ్, డా. చైతన్య గవర్నర్‌ను కలిసిన ప్రతినిధి బృందంలో ఉన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, ప్రజల మధ్య సోదరభావం, ఐక్యతను ప్రతిబింబించేలా ప్రతి సంవత్సరం అలయ్ బలాయ్ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అలయ్ బలాయ్–2026 వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం

**అదనపు కలెక్టర్ నగేష్**





**ముద్ర ప్రతినిధి, మెదక్:** పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా స్థాయి అండర్ –17 బాలబాలికల వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్ ప్రారంభించారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ... బాల బాలికలు చక్కని ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని సూచించారు. క్రీడాకారులు మాత్రమే చదువులో చక్కగా రాణిస్తారని అన్నారు.క్రీడలు మన జీవితంలో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్.రాజు, సుదర్శనం, ఏఎంఓ సుదర్శన్ మూర్తి, పాఠశాల క్రీడా సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్. నాగరాజు, పిటాటిఎస్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు, మధుసూదన్, పిడీలు, శ్రీధర్ రెడ్డి, మాధవ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఎస్.నరేష్ కుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో పట్టణ సీఐ మహేష్, విజేతలకు బహుమతులను అందజేశారు.

## ట్రాన్స్‌కో ఉద్యోగి కుటుంబానికి రూ.కోటి బీమా చెక్కు



**ముద్ర, హైదరాబాద్:** విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీజీ ట్రాన్స్‌కో ఉద్యోగి మహమ్మద్ ముజాహిద్ కుటుంబానికి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రూ.కోటి ప్రమాద బీమా చెక్కును అందజేశారు. అసెంబ్లీలోని తన చాంబర్‌లో శుక్రవారం మృతుడి తల్లికి ఎస్‌బీఐ ఆధ్వర్యంలో ఈ బీమా పరిహారాన్ని అందించారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరులోని 132 కేవీ సబ్‌స్టేషన్‌లో జూనియర్ లైన్‌మన్‌గా పనిచేసిన మహమ్మద్ ముజాహిద్ (26) 2025 నవంబర్ 5న నైట్ షిఫ్ట్ ముగించుకుని బైక్‌పై ఇంటికి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. రాష్ట్ర ప్రభుత్వం, టీజీ ట్రాన్స్‌కో ఉద్యోగులకు ఎస్‌బీఐ శాలరీ ప్యాకేజీ కింద అందిస్తున్న ప్రమాద బీమా పథకంలో భాగంగా మృతుడి కుటుంబ సభ్యులు 2026 ఫిబ్రవరిలో క్లెయిమ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీజీ ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ కాలమ్ చేర్చే వరకు ఉద్యమం

**జాజుల శ్రీనివాస్ గౌడ్**
**20న హైదరాబాద్‌లో ఓబీసీ జాతీయ సదస్సు**
**29 రాష్ట్రాల ఓబీసీ ప్రతినిధులు, అఖిలపక్ష బీసీ నేతలు హాజరు**




**ముద్ర, హైదరాబాద్:** దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలనే ప్రధాన డిమాండ్‌తో ఈనెల 20న హైదరాబాద్‌లో ఓబీసీ జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. 29 రాష్ట్రాలకు చెందిన ఓబీసీ ప్రతినిధులు, అఖిలపక్ష పార్టీల బీసీ నేతలు సదస్సుకు హాజరుకానున్నారని చెప్పారు.హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. అనంతరం సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జనగణన ప్రశ్నావళిలో ఓబీసీ కాలమ్ చేర్చకుండా బీసీలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ఓబీసీ కాలమ్ చేర్చే వరకు కేంద్రంపై పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈనెల 20న ఉదయం 10 గంటలకు బేగంపేటలోని హోటల్ టూరిజం ప్లాజాలో జరిగే జాతీయ సదస్సులో జనగణనలో ఓబీసీ కాలమ్ అంశంపై విస్తృతంగా చర్చిస్తామని చెప్పారు. అనంతరం దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.జనగణన ప్రక్రియను తక్షణమే నిలిపివేసి, జాతీయస్థాయిలో అఖిలపక్ష పార్టీల నేతలు, సామాజిక నిపుణులతో కేంద్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేయాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి. మణిమంజరి సగర, సంచార జాతుల సంఘం అధ్యక్షుడు కాటేపల్లి వీరస్వామి, బీసీ జేఏసీ కన్వీనర్ జాజుల లింగం గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు రావులకోల్ నరేష్ ప్రజాపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూడూరు భాస్కర్ మేరు, రాష్ట్ర కార్యదర్శి బండిగారి రాజు తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and owned by Aliminati Indra Reddy Printed at M/s. Kakatiya Printers, 2-24-96/6, Plot No. 26 & 27, L.N. Colony, New IDA, Uppal, Hyderabad500039, Medchal Malkajgiri Dist., Telangana and Published from H.No.7-32/B, Flat No. 202, Sri Sai Heights, Sri Sai Nagar, Street No. 8, Hasbiguda, Medchal Malkajgiri District, Hyderabad 500007, Editor: Y Narender Reddy, RNI. Reg.No.TELTEL/2013/50413. e mail: mudradaily@gmail.com, Cell 9949193555